కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 30 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 86, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

కాంగ్రెస్ అభివృద్ధిలో కీలక భూమిక

రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిన నేత

డిఎస్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

హైదరాబాద్ జూన్ 29 (నిఘా న్యూస్): కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం మిగతా2లో..

సాహో రోహిట్ సేన

ఉత్కంఠ పోరులో అద్భుతం.. సఫారీలను సఫా చేసిన భారత్..

11 ఏండ్ల ట్రోఫీ కల సాకారం

టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో టీమిండియా విజయం

02

టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్‌లో 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి.. 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని ముద్దాడింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. 140 కోట్ల మంది ప్రజల కోరికను నెరవేర్చింది. దేశాన్ని సంతోషంలో ముంచెత్తింది. బార్బడోస్, జూన్29(నిఘా న్యూస్):

గోబెల్స్‌ను మించిన... మోడీ అబద్ధాలు

అతి తక్కువ మెజారిటీతో గెలిచిన ప్రధానిగా అపఖ్యాతి

- మోడీ అబద్ధాల వల్లే 305 నుండి 240 స్థానాలకు దిగజారారు
- చంద్రబాబు, నితీష్ పై ఆధారపడి పాలన కొనసాగింపు
- 16 లక్షల కోట్లు ఎగవేతకు మోడీ విధానాలే కారణం
- ఎగవేత దారుల్లో ఒక్కరు మినహా మిగిలిన వారంతా గుజరాతీయులే
- బిజెపికి వ్యతిరేకమైన కమ్యూనిస్టులను కాంగ్రెస్ ఓడించడం సరికాదు
- ప్రతిపక్షం లేకుండా చేస్తే ప్రజలే ప్రతిపక్షం గా ఎదుగుతారు
- బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తున్న కాంగ్రెస్
- బిజెపికి ఊతమిచ్చేలా కాంగ్రెస్ ప్రవర్తన
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ఖమ్మం జూన్ 29(నిఘా న్యూస్): మోడీ అబద్ధాలు చెప్పడంలో గోబెల్స్ ను మించిపోయాడని భారతదేశ చరిత్రలో ఏ ప్రధాని చెప్పనన్ని అబద్ధాలు చెప్పి ఆయన రికార్డును సొంతం చేసుకున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. అతి తక్కువ మెజార్టీతో గెలిచిన ప్రధాన మంత్రిగా కూడా ఆయన అపకీర్తిని మూటకట్టుకున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో భాగంగా శనివారం జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ మోడీ గ్యారెంటీ కాదని ఆయన మాటల్లో వాస్తవికత లేకపోవడం వల్లే బిజెపి 305 స్థానాల నుండి 240 స్థానాలకు పడిపోయి చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా అధికారంలోకి వచ్చిం దన్నారు. ఇప్పుడు బీహార్ నితీష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు పై ఆధారపడి పాలన సాగించాల్సి వచ్చిందన్నారు. రూ.16 లక్షల కోట్లు ఎగవేతకు మోడీ విధానాలే కారణమని ఎగవేత దారుల్లో మిగతా2లో..

హైదరాబాద్‌తో సమానంగా... వరంగల్ అభివృద్ధి

హెరిటేజ్ సిటీగా వరంగల్

వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయండి

ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు

వరంగల్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వరంగల్ జూన్ 29(నిఘా న్యూస్): వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దటానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలని, దానికి అవసరమైన నిధుల వివరాలు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. హైవేలను అనుసంధానిస్తూ వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు ఉండేలా చూడాలన్నారు. ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్ పార్కును అనుసంధానించాలని చెప్పారు. స్మార్ట్‌సిటీలో మిగతా2లో..

కాంగ్రెస్ నేత డిఎస్ కన్నుమూత

నిజామాబాద్‌కు భౌతిక కాయం తరలింపు

నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

హైదరాబాద్ జూన్ 29(నిఘా న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్, శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు తుదిశ్వాస విడిచారు. దీంతో బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి భౌతికకాయాన్ని తరలించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నిజామాబాద్ పట్టణానికి తరలిస్తారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన సొంత నియోజకవర్గమైన ఇందూరు పట్టణంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు మిగతా2లో..

భారీ భద్రత మధ్య... అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

జమ్ము జూన్ 29(నిఘా న్యూస్) భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్ నాథ్ యాత్ర శనివారం మొదలయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున్న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 48 కిలోరీ. నున్వాన్ పహల్గామ్ మార్గం, 14 కిలోరీ. బల్తాల్ మార్గం గుండా యాత్రికుల మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాలల్లోని యాత్రికుల బ్యాచ్ లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు. జమ్ములోని భగవతి నగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 భక్తుల మొదటి బ్యాచ్‌కు జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులు ఉన్న రెండో బ్యాచ్ ను కూడా భగవతి నగర్ బేస్ మిగతా2లో..

కొండగట్టులో పవన్ మొక్కులు

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటి సిఎం

దారిపొడవునా అభిమానుల నీరాజనాలు

కొండగట్టు జూన్ 29(నిఘా న్యూస్): ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి తరలి వచ్చారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరిన పవన్‌కు మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం మిగతా2లో..

వరద ఉధృతికి... కొట్టుకు పోయిన ఐదుగురు జవాన్లు

తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన రాజ్‌నాథ్ సింగ్

లద్దాఖ్ జూన్ 29 (నిఘా న్యూస్): చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లోని వాస్తవాధీన రేఖ సవిరీపంలో గల న్యోమాచుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. లేహ్‌కు 148 కిలోమీటర్ల మిగతా2లో..

తెలంగాణకు భారీ వర్ష సూచన

హైదరాబాద్ జూన్ 29(నిఘా న్యూస్): ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. రెండ్రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలకు మిగతా2లో..

నోటి మాటతో 600 కోట్ల వ్యయం పెంపు

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి

గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశం

వరంగల్ జూన్ 29 (నిఘా న్యూస్): వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు మిగతా2లో..

పెనుమాకలో... చంద్రబాబు ఇంటింటికి పెన్షన్ల పంపిణీ

సిఎం పెన్షన్ల పంపిణీ షెడ్యూలు ఖరారు



అమరావతి జూన్ 29(నిఘా న్యూస్): ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల ఇంటికి వెళ్లి పెన్షన్లను తన చేతుల విరీడుగా అందజేయనున్నారు. దేశ చరిత్రలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సీఎం పెన్షన్ పంపిణీ చేయడం ఇదే తొలిసారి. పేదింటి మహిళకు సీఎం స్వయంగా పెన్షన్ అందచేయడం ఇదే మిగతా2లో..

తిరుమలలో... శారదా పీఠాన్ని సీజ్ చేయండి

- పీఠాల పేరుతో దళారీల దోపిడీ
- తిరుమలను ప్రక్షాళన చేయకపోతే దీక్షకు సిద్ధం
- శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగానికి సిద్ధం
- తిరుమలలో మఠాల పేరుతో కోట్ల రూపాయల కుంభకోణం
- ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి

తిరుపతి జూన్ 29(నిఘా న్యూస్) : తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికి అయినా సిద్ధమని ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి పునరుద్ఘాటించారు. తిరుమలలో మఠాలు ముఠాలుగా మారాయని ఆయన ఆరోపించారు. తిరుమల లోని విశాఖ శారదా పీఠాన్ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లఘించి విశాఖ శారదా పీఠం కట్టడాలు జరిగాయని శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. వాగు కబ్జా చేసి అక్రమ మిగతా2లో..

హైదరాబాద్‌తో సమానంగా... వరంగల్ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి చేయాలని, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సవిరీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సవిరీక్ష నిర్వహించాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సవిరీక్షించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో పాటు సీఎస్ శాంతికుమారి,డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు.

కాంగ్రెస్ నేత డిఎస్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులు కూడా వెల్లడించారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం డీఎస్ భౌతిక కాయాన్ని ప్రజలు, అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్‌కు తరలించున్నారు. డీఎస్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఎస్ భౌతికకాయానికి నివాళు లర్పించారు. బిఆర్ఎస్ నేత కెటిఆర్, తదితరులు డిఎస్ ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు.

వరద ఉధృతికి... కొట్టుకు పోయిన ఐదుగురు జవాన్లు

(మొదటిపేజీ తరువాయి)

దూరంలోని బోధి నదిలో శనివారం తెల్లవారు జామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలో నీటి ఉధృతి పెరిగి టీ72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకు పోయారు. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్ల కోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్ట వశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఐదుగురి మృత దేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి ఉన్నారు. ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. దేశం కోసం మన సైనికుల అపార సేవను ఎప్పటికీ మర్చిపోలేం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుందని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన

(మొదటిపేజీ తరువాయి)

ఛాన్స్ ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం,కొత్తగూడెం, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి..ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలూలతో కూడిన మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన/ స్థిరమైన ఉపరితల గాలులు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వీచే అవకాశం ఉంది.అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.

తిరుమలలో... శారదా పీఠాన్ని సీజ్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణాలు చేపట్టారని విమర్శించారు. పీఠాల పేరుతో దళారీలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమలలో అన్నీ వ్యాపారంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వెంటనే తిరుమలను ప్రక్షాళన చేయాలని కోరారు. దళారీలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చర్యలు తీసుకోకపోతే దీక్షలు చేస్తామని హెచ్చరించారు. తిరుమలలో శారదా పీఠం చేపట్టిన భవన నిర్మాణాలను తక్షణమే నిలిపి వేయాలని ఇటీవల ఏపీ హైకోర్టు ఆదేశించింది. నిబంధనలకు విరుద్ధంగా తిరుమల గోగర్భం డ్యామ్ వద్ద విశాఖ శారదా పీఠం నిర్మిస్తున్న రెండు భవన నిర్మాణ పనులను నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిపిందే. కాగా, తిరుమలలో విశాఖ శారదా పీఠం అక్రమాలపై కొద్దిరోజులుగా శ్రీనివాసానంద సరస్వతి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిన్న ఆయన విరీడియాతో మాట్లాడుతూ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారని విమర్శించారు. నాలుగు అంతస్తులకు అనుమతి ఇస్తే అక్కడ ఆరు అంతస్తుల నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. గదులను భక్తులకు అధిక ధరలకు కేటాయిస్తూ దోపిడీలకు పాల్పడుతున్నారని అన్నారు. 10 వేల చదరపు

గజాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారని పేర్కొన్నారు. శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని హెచ్చరించారు. తిరుమలలో శారదాపీఠం ఆక్రమణలపై జనసేన నేత కిరణ్ రాయల్ కూడా కొద్దిరోజుల నుంచి విమర్శలు చేస్తున్నారు. తిరుమలలో మఠాల పేరుతో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆయన ఇటీవల ఆరోపించారు. శారదా పీఠం వెనుక ఫైవ్‌స్టార్ హోటళ్లను తలపించే నిర్మాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మఠాలను అద్దెకు తీసుకుని భక్తుల నుంచి వైసీపీ నాయకులు భక్తుల నుంచి లక్షలు సంపాదించారని మండిపడ్డారు.

గోబెల్స్‌ను మించిన... మోడీ అబద్ధాలు

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరు మినహా మిగిలిన వారంతా గుజరాతీయులేనని గతంలో రూ.2.50 లక్షల కోట్లు ఎగవేతకు గురైతే మోడీ పదేళ్ల కాలంలో రూ.16 లక్షల కోట్లకు ఎగవేత సొమ్ము చేరిందని నారాయణ తెలిపారు. సెక్యూలరిజాన్ని,మతాన్ని వదలకుండా విమర్శించిన మోడీకి ఆశించిన ఫలితం దక్కలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బలమైన ప్రతిపక్షం కలిగిన ప్రభుత్వం ఏర్పడిందని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చారని ఇప్పుడు దానిని సవరించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.బిజెపి సవరించిన కార్మిక చట్టాలను అమలు చేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదని నారాయణ హెచ్చరించారు. రాజకీయ పార్టీలు తటస్థ వైఖరిని అవలంభిస్తున్నాయని ఇది సరైంది కాదని తటస్థ వైఖరి ఎవరినో ఒకరిని మోసం చేయడానికేనని నారాయణ తెలిపారు.స్పష్టమైన వైఖరిని అవలంభించిన రాజకీయ పార్టీలకు ప్రజలు పట్టం కట్టారని దోబుచులాడిన వారిని ఓడించారన్నారు.బిజెపికి

మద్దతు అంటూనే స్వతంత్రతను ప్రకటించిన వైసిపిని ఓడించారని గెలిచిన చంద్రబాబుది బిజెపి –విషయంలో సరైన వైఖరి కాదన్నారు. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ మధ్యనే ప్రధాన పోటీ నెలకొందని బిజెపికి వ్యతిరేకంగా నిలబడే కమ్యూనిస్టులను ఓడించాలని కాంగ్రెస్ చూడటం సరైంది కాదన్నారు. తెలంగాణాలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాంగ్రెస్ లో చేర్చుకోవడంపై నారాయణ స్పందిస్తూ ప్రజాప్రతినిధులను చేర్చుకున్నంత మాత్రాన విపక్షం లేకుండా పోదని ప్రజలే విపక్షమవు తారన్న వాస్తవాన్ని చరిత్ర చెబుతుందన్నారు. కేసిఆర్, చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి వారు విపక్ష సభ్యులను చేర్చుకుంటే ప్రతిపక్షం ఉండదని భావించారని కాని ప్రజలే విపక్షమై పనిచేసి విపక్షాలను గెలిపించారని ఆయన తెలిపారు.కేసిఆర్ పాలనలో ప్రతిపక్ష సభ్యులే లేకపోయినా ప్రజలు గెలిపించలేదా అని నారాయణ ప్రశ్నించారు. ఏ పార్టీ నుంచి గెలిచారో వారు పార్టీ మారే ముందు పదవికి రాజీనామా చేయాలని చేసిన తర్వాతే రాజకీయ మార్పు జరగాలని నారాయణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పనులే కాంగ్రెస్ చేస్తుందని ఇది బిజెపికి పరోక్షంగా ఊతమిచ్చినట్లేనని నారాయణ తెలిపారు. బిజెపి నాలుగు నుంచి ఎనిమిది సీట్లు గెలవడం పై కాంగ్రెస్ ఆలోచన చేయాలని బిజెపి బలపడడానికి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వరాదని నారాయణ తెలిపారు.రాష్ట్ర సమితి సమావేశాల్లో పార్టీ కార్యక్రమాలను చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించుకుంటామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె సాబీర్పాషా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,ఎస్ కె.జానిమియా పాల్గొన్నారు.

సాహో రోహిట్ సేన

బార్బడోస్, జూన్29(నిఘా న్యూస్): ఐసీసీ ట్రోఫీ కోసం 11 ఏళ్లుగా కొనసాగుతున్న నిరీక్షణకు టీమిండియా తెరదించింది. బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో 7పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 11 ఏళ్లుగా ట్రోఫీ కోసం చేస్తున్న పోరాటాన్ని ముగించింది. కోట్లాది మంది భారతీయులను ఆనందంలో ముంచెత్తింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో విజయం తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, చివరి ఓవర్‌లో విజయం అందించిన హార్దిక్ పాండ్యా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. బ్యాట్‌తో విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్వింటన్ డికాక్ (39), ట్రిస్టన్ స్టబ్స్ (31) జట్టును ఆదుకున్నారు. దీంతో దక్షిణాఫ్రికా లక్ష్యం దిశగా సాగింది. స్టబ్స్ ఔట్ అయ్యేటప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 8.5 ఓవర్లలో 70/3గా ఉ

ంది. ఈ సమయంలో భారత్ పోటీలోకి వచ్చింది. కానీ సరిగ్గా ఇప్పుడే క్రీజులోకి వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం సృష్టించాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ముఖ్యంగా అక్షర్ పటేల్ వేసిన 15 ఓవర్లో 2 సిక్సులు, 2 ఫోర్లు బాది 24 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో సమీకరణం 30 బంతుల్లో 30 పరుగులుగా మారిపోయింది. 16 ఓవర్ వేసిన బుమ్రా 4 పరుగులు మాత్రమే ఇచ్చాడు. 17 ఓవర్ తొలి బంతికే హెన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేసిన హార్దిక్ పాండ్యా ఇండియాకు బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. 27 బంతుల్లో 52 పరుగులు చేసిన అనంతరం క్లాసెన్ ఔట్ అయ్యాడు. ఆ ఓవర్‌లో పాండ్యా నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చాడు. అనంతరం 18వ ఓవర్ వేసిన బుమ్రా 2 పరుగులు ఇచ్చి మార్కో జాన్సెన్‌ను ఔట్ చేశాడు. దక్షిణాఫ్రికా విజయ సమీకరణం 2 ఓవర్లలో 20 పరుగులుగా మారింది. చివరి రెండు ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి.. దక్షిణాఫ్రికాను169/8కి కట్టడి చేసింది. 7 పరుగుల తేడాతో విజయం సాధించింది.

అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 176/7 పరుగులు చేసింది. అయితే రోహిత్ శర్మ (9), రిషభ్ పంత్ (0), సూర్యకుమార్ యాదవ్ (3)లు స్వల్ప స్కోరుకే ఔట్ అయ్యారు. దీంతో 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. అక్షర్ పటేల్‌తో కలిసి జట్టును ఆదుకున్నాడు. ఫలితంగా ఓ దశలో 13.2 ఓవర్లలో 106/3తో నిలిచింది. చివరకు నిర్ణీత 20 ఓవర్లలో 176/7 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 59 బంతుల్లో 76 పరుగులు, అక్షర్ పటేల్ 31 బంతుల్లో 47 రన్స్, శివమ్ దూబే 16 బంతుల్లో 27 రన్స్ చేశారు.

రహదారుల అభివృద్ధికి 654.86 కోట్లు మంజూరు

మంత్రి తుమ్మల నాగేశ్వరావు

ఖమ్మం జూన్ 29(నిఘా న్యూస్): గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్లతో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు.కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ– జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని

ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు.

అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు . అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7 కిలోమీటర్ల తో ఖమ్మం చూట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు.

ఖమ్మం చూట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ.2.46 కోట్ల తో, పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గు గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్ల. జగ్గయ్యపేట, తల్లాడ వైరా, కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది పోలవరం ముంపు ప్రాంతం కావడంతో అది పెండింగ్లో పెట్టారు దానిని దమ్మపేట నుంచి అశ్వరావుపేట కి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కొత్త గా ఖమ్మం నగరం సమీపంలోని నాయుడుపేట నుంచి రాపర్తి నగర్ వరకు రెండు బ్రిడ్జిలు అడుగుతున్నాము. శ్రీ శ్రీ విగ్రహం దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు.కార్యక్రమం లో నగర మేయర్ పునుకొల్లు నిరజా,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్,నేషనల్ హై వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా భద్రత మధ్య... అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

క్యాంప్ నుంచి పంపారు. భక్తుల రక్షణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండోటిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు. ఇదిలావుండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పవిత్ర యాత్రకు ఉపక్రమించిన యాత్రికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కొండగట్టులో పవన్ మొక్కులు

(మొదటిపేజీ తరువాయి)

పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో శనివారం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లి లో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటి మామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్ తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

పెనుమాకలో... చంద్రబాబు ఇంటింటికి పెన్షన్ల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రథమం. సీఎం పర్యటనతో పెనుమాక వచ్చి అధికారులు పరిశీలించారు. పెన్షన్ లబ్దిదారుల జాబితా అధికారులు సేకరించారు. అయితే మంగళగిరి నియోజకవర్గం పెనుమాక గ్రామంలో సుగాలి తండాకు చెందిన తండ్రి, కూతుళ్లకు జూలై నెల 1న ఇంటికి వెళ్లి సీఎం చంద్రబాబు పెన్షన్ ఇవ్వనున్నారు. పెనుమాక గ్రామానికి చెందిన ఇస్లావత్ సాయికి ఒంటరి మహిళా పెన్షన్ కింద పెంచిన రూ.1000తో కలిపి రూ.4000 వేలు ఏప్రిల్, మే, జూన్‌లో పెంచిన పెన్షన్ రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7వేలు స్వయంగా అందించనున్నారు. ఆమె తండ్రి బానావత్ పాములుకు పెంచిన వెయ్యి రూపాయిలతో కలిపి రూ. 4 వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలను కలిపి మొత్తం మొత్తంగా రూ.7 వేలు స్వయంగా అందజేస్తారు.కాసేపు బానావత్ పాముల ఇంటి వద్దే ఉండి అక్కడ నుంచి అంగన్వాడీ కేంద్రానికి కాలినడకన చేరుకోనున్నారు. అంగన్వాడీ కేంద్రం ముందున్న చెట్టు వద్ద నిలబడి గ్రామస్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. సీఎం గ్రామస్థులతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా నామకరణం చేశారు. ప్రజల సమస్యలు వినే ప్రజావేదికను మాజీ సీఎం జగన్ కూల్చేసిన విషయం తెలిసిందే. పెనుమాక గ్రామంలో ప్రజలతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా సీఎం చంద్రబాబు నాయుడు నామకరణం చేయనున్నారు.

ఎయిమ్స్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

బీబీనగర్ జూన్ 29(నిఘా న్యూస్): భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గం లోని బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి ని సందర్శించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా వారు ఎయిమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని ఎయిమ్స్ ఆసుపత్రి ఎండి ని కోరారు. అదేవిదంగా అన్ని కొత్త భవనాలు త్వరగా పూర్తి చేయాలని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.

నోటి మాటతో 600 కోట్ల వ్యయం పెంపు

(మొదటిపేజీ తరువాయి)

ఎలా పెంచారని సీఎం ప్రశ్నించారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమెంటన్ని ర్యైయారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు తేల్చి చెప్పారు. హైదరాబాద్‌తో పాటు సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్ లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సవిరీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఆస్పత్రి విసయంలో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమెంటని ఆయన మండిపడ్డారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.అయితే.. ఇదిలా ఉంటే.. వరంగల్ సవిరీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. హైదరాబాద్ తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్న సీఎం. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇన్నర్, ఔటర్ రిం

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణానికి చెందిన అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ ఆఫీసర్ అమరజీవి పసుపులేటి సమ్మయ్య 3వ వర్ధంతిని బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కరుణ, శ్రీలక్ష్మి సారిక, ప్రణవి, సమ్మయ్య కుమారులు పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి వివేక్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

-బోనకల్లు, జూన్ 29 (నిఘా న్యూస్):

వ్యక్తిగత అభివృద్ధి విద్యతోనే సాధ్యం

శ్రీకాకుళం, జూన్ 29 (నిఘా న్యూస్): సామాజిక స్పృహ,వ్యక్తిగత అభివృద్ధి విద్యాభ్యాసం వలనే సాధ్యం అని దండుగోపాలపురం హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. సంత బొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం విద్యా ప్రవేశము కార్యక్రమ ప్రాధాన్యతను తెలియచెప్పే బాలల చదువు – భవితకు వెలుగు" "చదువు లేని పిల్లలు–విలువ లేని పైసలు" " పనికెందుకు తొందరా – చదువుకో ముందరా, ఎన్ని ఉన్నా – చదువు లేకపోతే సున్నా అంటూ 200 మంది విద్యార్థులతో నినాదాలు చేస్తూ దండుగోపాలపురం గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత.చైతన్య మాట్లాడుతూ బడిఈడు గల ప్రతీ పిల్లవాడు తప్పకుండా బడిలో చేర్పించుటకును, శత శాతం నమోదు సాధించుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు,ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి ఉమ రాము,చిన్నారావు మురళీధరరాజు విజయలక్ష్మి రవికుమార్ మార్కండేయులు రోజా క్రిష్ణవేణి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోడెలను రక్షించాలని బీజేపీ ధర్నా

వేములవాడ, జూన్ 29 (నిఘా న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఇఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల ధర్నా చేశారు. రాజన్న గోశాలలో కోడెల సంరక్షణ పట్ల అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని, కోడెలను పరిరక్షించి, భక్తుల మనోభావాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

డీఎస్ కు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ సంతాపం

వేములవాడ, జూన్ 29 (నిఘా న్యూస్): సీనియర్ కాంగ్రెస్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు, డి.శ్రీనివాస్ మృతి పట్ల ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డి.శ్రీనివాస్ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. డీఎస్ లేని లోటు తీర్చలేనిదన్నారు,డీఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్

నాచారం, జూన్ 29 (నిఘా న్యూస్): నాచారం ఓల్డ్ విలేజ్ కుమ్మరి బస్తీలలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను అధికారులు డీజీఎం సతీష్ కుమార్, మేనేజర్ వేణుగోపాల్ తో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి నాచారం ఓల్డ్ విలేజ్ లో డ్రైనేజీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి. మిగిలిన కొద్ది పైప్ లైన్ పనులు వివిధ కారణాలవల్ల ఆగడంతో సమస్యలను కూడా పరిష్కరించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బారాసా నాయకులు భూపాల్ రెడ్డి రమణారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ భరత్ రాంజీ సాయిజెన్ శేఖర్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు ఫైలు పైనే తొలి సంతకం

కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ

శ్రీకాకుళం/రామచంద్రపురం, జూన్ 29 (నిఘా న్యూస్): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఫైలుపైనే తన తొలి సంతకం చేస్తానని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికసంఘం ఏఐటీయూసీ బృందం శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంలో కలసి సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేసింది. మంత్రి సుభాష్ సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన బృందంలో ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడె సాయి బాలాజీ తదితరులు ఉన్నారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాసంశెట్టి సుభాష్ కు రాష్ట్ర భవన నిర్మాణ కార్మికసంఘం తరపున అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల సత్యనారాయణ , పడాల రమణ శు భాకాంక్షలు తెలిపారు.ఏఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును క్రియాశీలం చేసి సభ్యుల పెండింగు క్లెయిములను పరిష్కరించి నిధులను మంజూరు చేయాలని, యాభై సంవత్సరాలు నిండిన భావన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని మంత్రికి అందచేసిన వినతి పత్రంలో కోరారు. మంత్రి సుభాష్ స్పందిస్తూ తన మొదటి సంతకం సంక్షేమ బోర్డు ఫైలు పైనే పెడతానని హామీ ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 2009 లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, 2019 సంవత్సరం వరకు క్లెయిములకు నిధులు మంజూరు చేసేవారని, 2019 తర్వాత గత ప్రభుత్వం నిధులను నిలిపివేసి, జిఓ నెంబర్ 17 ను తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని వివరించారు. సభ్యత్వం చెల్లించి అర్హత పొందిన కార్మికులకు గతంలో వెల్ఫేర్ బోర్డు ద్వారా పలు ఆర్థిక సహాయాలు అందేవని, జగన్ ప్రభుత్వం వాటిని నిలిపి వేసిందని వారు మంత్రికి వివరించారు. ప్రైవేటు భవన నిర్మాతల నుండి, ప్రభుత్వ నిర్మాణాలు చేసిన కాంట్రాక్టర్ల నుండి సెస్సు వసూలు చేసి వెల్ఫేర్ బోర్డుకు జమ చేస్తారని, ఆ నిధుల నుండి కార్మికుల క్లేయిములు ఇస్తారని వారు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన జరిగిన నాటికి వెల్ఫేర్ బోర్డులో సుమారు 22 లక్షల మంది కార్మికులు సభ్యత్వం కలిగి వున్నారని. బోర్డులో నిల్వ ఉన్న వేల కోట్ల రూపాయల నిధులను గత రాష్ట్ర ప్రభుత్వం తమ ఇతర పథకాలకు దారి మళ్లించడంతో రాష్ట్రంలో దాదాపు 42 వేల క్లెయిములు పెండింగులో ఉండి పోయాయని, వెల్ఫేర్ బోర్డులో కొత్త సభ్యుల నమోదును ప్రభుత్వం నిలిపి వేయడంతో రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మరో ముప్పై లక్షలమంది కార్మికులు బోర్డులో చేరలేని పరిస్థితి ఏర్పడిందని మంత్రికి యూనియన్ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి రాస బత్తుల అను కుమార్ ఏగేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాలు అందజేత

పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

బంటుమిల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం చోరంపూడి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ నందు పాఠశాల అధ్యాపకుల అధ్యక్షతన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదగా చదువుకునే పిల్లలకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని బాల బాలికలు ఉండవలసింది పనిలో కాదు బడిలో అని ఆయన తెలియజేస్తూ చదువుకునే స్తోమత లేక చాలామంది మధ్యతరగతి కుటుంబీకులు తమ పిల్లలను ఏదో ఒక పనిలో పంపించి జీవనోపాధి సాగిస్తున్నారని అటువంటి వారికి సైతం పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను బడికి తీసుకువచ్చే ప్రయత్నం చేయవలసిందిగా పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. ఇందువలన బాల కార్మికులు తగ్గుతారని ఈ విధంగా కృషి చేయడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర అవసరమని బాల కార్మికులు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బంటుమిల్లి మండల టిడిపి అధ్యక్షులు వీరబాబు ,గ్రామ సర్పంచ్ రేవు నాగలక్ష్మి, రేవు గోపాలకృష్ణ, రేవు శ్రీనివాసరావు, ఇల్లూరి లీలా కృష్ణ, జొన్నలగడ్డ కొండ ఇల్లూరి లీలా కృష్ణ, బొర్రా కాశి ఉపాధ్యాయులు సౌకత్ హుస్సేన్, స్కూల్ హెచ్.ఎం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ స్కూల్లో అభినందన సమావేశం

హైదరాబాద్, జూన్ 29 (నిఘా న్యూస్): ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్పోర్ట్స్ అకాడమీ 2023-24 సం.కు సంబంధించి శనివారం పాఠశాల ప్రాంగణంలో ప్రశంసా కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచ రైల్వేస్‌కు ప్రాతినిధ్యం వహించిన అంతర్జాతీయ బాస్కెట్ బాల్ ఆటగాడు సల్లా ప్రసాద్, సందీప్ గౌడ్, ఒమన్ క్రికెటర్ మూడు సార్లు ప్రపంచకప్ టీమ్ ప్లేయర్, సందీప్ భావంక, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఇండియా ఎ, హైదరాబాద్ రంజీ ప్లేయర్ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సల్లా ప్రసాద్ మాట్లాడుతూ కష్టపడి లక్ష్యాలను చేరుకునేలా చేస్తుందన్నారు. సందీప్ గౌడ్ మాట్లాడుతూ నిర్ణయం, సంకల్పం, అంకితభావం అనే మూడు 'డి'లు మీ జీవితంలో విజయంసాధించేలాచేస్తాయి.సందీప్‌భావంకమాట్లాడుతూస్వయం క్రమశిక్షణతో కష్టపడి, క్రీడ పట్ల అంకితభావంతో లక్ష్యాలను సాధిస్తామన్నారు. ముఖ్య అతిథులు క్రీడాకారులందరి విజయాలను, కృషిని గుర్తించి పతకాలు, సర్టిఫికెట్లతో సత్కరించారు. ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ డైరెక్టర్ ప్రార్థనా మణికొండ మాట్లాడుతూ క్రీడలను ఇష్టపడే విద్యార్థులకు సౌకర్యాల కల్పన నుండి సరైనకోచ్‌ల ఎంపికవరకు అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు. క్రికెట్ హెడ్‌కోచ్ మణితేజ, బాస్కెట్‌బాల్ హెడ్ కోచ్ నవీన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్ ఫహ్మిదా సిహెచ్ రేఖారావు ఫాతిమా కాజిమ్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ పాల్గొన్నారు.

వలస నేతలకే కాంగ్రెస్ లో పదవులా..?

పార్టీ తీరుపై సీనియర్ల అభ్యంతరం

అంబర్ పేట, జూన్ 29 (నిఘా న్యూస్): కొత్తగా కాంగ్రెస్ లో చేరిన వారికి అధిష్టానవర్గం కీలక పదవులు కట్టబెట్టడం పట్ల అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, గత పదేళ్లుగా అధికారంలో లేకున్నప్పటికీ తాము క్రియాశీలకంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశామని సీనియర్లు పేర్కొంటున్నారు. కష్ట కాలంలో పార్టీ అభ్యర్థులకు విజయానికి కృషి చేస్తామని వారు చెప్పారు. అయితే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తమను కాదని అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో వలస వచ్చిన వారికి అధిష్టాన వర్గం పార్టీలో కీలక పదవులు కట్టబెట్టడం పట్ల సీనియర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంబర్ పేట డివిజన్ కు మహమ్మద్ యాసీన్ షరీఫ్, బాగ్ అంబర్ పేట్ డివిజన్ కు చెందిన తోలుపునూరి కృష్ణ గౌడ్ లు గత కొన్నేళ్లుగా బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఆ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషిచేసి కాంగ్రెస్ పార్టీకి తీరని ద్రోహం చేశారని వారు గుర్తు చేశారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీకి ఇరువురు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారని వారు తెలిపారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన తమకంటే జూనియర్ అయినా యాసీన్ షరీఫ్ కు ఖైరతాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ పదవిని, ఇటీవల తోలుపునూరి కృష్ణ గౌడ్ కు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని పార్టీ అధిష్టాన వర్గం ఇవ్వడం పట్ల సీనియర్ నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కొత్తగా పార్టీలో చేరిన మహమ్మద్ అలీమ్ కు కాంగ్రెస్ పార్టీ అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గ చైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల సీనియర్ మైనార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.నియోజకవర్గంలో ఎంతోమంది సీనియర్లు ఉండగా ఇతర పార్టీలనుంచి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. తమను ఏమాత్రం సంప్రదించకుండా జూనియర్లకు అధిష్టాన వర్గం కీలక పదవులు కట్టబెట్టడం పట్ల వారు మండిపడుతున్నారు. ఈ విషయంలో పార్టీ పెద్దలు పునరాలోచించాలని పార్టీ పదవులలో సీనియార్టీని పరిగణలోకి తీసుకొని తమకు న్యాయం చేయాలని సీనియర్ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కూనారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

పెద్దపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఎవరైనా మీ పట్ల ధనవంతులు వేరు నిరుపేదలు వేరు కుల వివక్షత అంటరానివారని చులకనగా ఎత్తి చూపి అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తున్నారా, పాఠశాలలో గ్లాసులు వేరు చేయడం గాని వర్గ బేధంతో దూరంగా పెట్టడం జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి కాల్వ శ్రీరాంపూర్ మండల ఎంపీపీ సంపత్ కుమార్ యాదవ్ తాసిల్దార్ జా జహీర్ ఫాషా, ఎంపీడీవో రామ్మోహన్ చారి, మండల ఏ ఓ నాగార్జున, ఎంపిటిసి రమాదేవి రాజమల్లు ఎస్సీ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధి కారి చంద్రశేఖర్ ఏఎస్ఐ నీలిమ, గిదావర్ రాజేందర్, పంచాయతి కార్యదర్శ శైలజ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, మండపాక అప్పన్న దొర, కింగం రమణ, అరట పోలీసు, పల్లేల సురేష్, నకిరెడ్డి సూర్యవతి, తిప్పన సత్యవతి, చెలికాని హరి నాగిరెడ్డి అనిల్, బద్దిగిరిబాబు, భీమన స్వామి, వీరభద్రల జగన్ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు యువగళం టీం సభ్యులు పాల్గొన్నారు.

-గోకవరం, జూన్ 29 (నిఘా న్యూస్):

పెండింగ్ పనులను పూర్తికి జలమండలి సానుకూలం

జలమండలి ఎండికి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ చేతన

హబ్సిగూడ, జూన్ 29 (నిఘా న్యూస్): హబ్సిగూడ డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనులను చేపట్టాలని కోరుతూ శనివారం జలమండలి ఎండి శ్రీనివాస్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, డివిజన్లోని పలు కాలనీలలో నూతన డ్రైనేజీ సిస్టం పనులు చేపట్టాలని, అనేక ప్రాంతాల్లో తక్కువ ప్రెజర్ తో మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయా ప్రాంతాల్లో కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్లోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ పనులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జలమండలి ఎండి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన వివరించారు. ఎండి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

లేడీస్ ఎంపోరియంను ప్రారంభించిన కార్పొరేటర్

రామంతాపూర్, జూన్ 29 (నిఘా న్యూస్): టివీ కాలనీ రామంతాపూర్ లో నిర్వహకులు సత్తి రెడ్డి రాధ రెడ్డి అద్వర్యంలో శ్రీ బాలాజీ లేడీస్ ఎంపోరియంను ముఖ్య అతిదిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లూకాస్ సతిరెడ్డి వలపు శ్రీకాంత యాదవ్ సందీప్. భాస్కర్ .సుధాకర్ అలీం. సురేందర్ రెడ్డి రాములు హరిబాబు జితేందర్ రెడ్డి. కన్నమైన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

చిలుకానగర్, జూన్ 29 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో వర్షానికి బాగా దెబ్బతిన్న రోడ్లను, గుంతల మయంగా మారిన రోడ్లను బీటీ కాంక్రీట్ తో ప్యాచ్ వర్క్ పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత శనివారం పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ మాన్సూన్ లో మాన్సూన్ సిబ్బంది ఎక్కడ వర్షం పడ్డ యుద్ధ ప్రాతిపదికన వర్షం నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఏఈ. రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లను సమయానుసారం పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్ శ్యామ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి

ఉప్పల్, జూన్ 29 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్ల లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పలు మౌలిక సదుపాయాల కల్పన, జిల్లా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రికి వచ్చి నానారకాల పాట్లు పడుతున్నారని వివరించారు. అలాగే జిల్లా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ గౌతమ్‌ను కోరారు. అందుకు కలెక్టర్ గౌతమ్ సానుకూలంగా స్పందించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, ఫైళ్ల ప్రవీణ్, నేమూరి మహేష్ గౌడ్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ రామ తీర్తపు మాధవి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.

-వేములవాడ, జూన్ 29 (నిఘా న్యూస్):

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

మనోహరాబాద్, జూన్ 29 (నిఘా న్యూస్): విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన మనోహరాబాద్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలొని గౌతోజీగూడ గ్రామంకు చెందిన పూల శ్రీనివాస్ (45) శనివారం ఉదయం తన ఇంటి అవసరం కోసం నీటి మోటార్ కు విద్యుత్ స్విచ్ పెడుతుండగా ప్రమాదవాశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే పడిపోవడంతో వెంటనే తూప్రాన్ ప్రభుత్వ అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ లు నిర్ధారణ చేశారు.

లోక్ అదాలత్ తో సత్వర న్యాయం

విశాఖపట్నం, జూన్ 29 (నిఘా న్యూస్): లోక్ అ దాలత్ ద్వారా బాధితులకు న్యాయం లభిస్తుందని కక్షి దారులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పేర్కొన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందని గుర్తు చేశారు. జాతీయ లోక్‌అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయ సేవా సదన్ వద్ద శనివారం ఉదయం జరిగింది.

చోడవరంలో గంజాయి పట్టివేత

చోడవరం, జూన్ 29 (నిఘా న్యూస్): చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఒక కారులో అక్రమంగా తరలిస్తున్న 250 కేజీల గంజాయిని చోడవరం పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కారును, గంజాయి ని సీజ్ చేసి విచారిస్తున్నారు. గంజాయిని పాడేరు ఏజెన్సీ నుంచి తరలిస్తున్నట్లు సమాచారం.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును అలోక్ కు అందజేసిన అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ తదితరులు.

-గోల్నాక, జూన్ 29(నిఘాన్యూస్):

లాటరీ పద్ధతిలో డబుల్ ఇండ్ల కెటాయింపు

పెద్దపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): డబుల్ బెడ్ రూం ఇండ్లలో మౌలిక వసతులు కల్పిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం పెద్దపల్లి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొని లాటరీ పద్ధతిన 466 మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధి దారులను లాటరీ ద్వారా ఎంపిక చేయగా తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపుకు ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. పారదర్శకంగా లబ్దిదారులకు ఇండ్ల కేటాయించామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతుల పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వసతులు పూర్తయితే లబ్ధిదారులు ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వైస్ చైర్మన్ నాజిమ్ సుల్తానా,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బోనాల జాతర ఏర్పాట్లపై జిహెచ్ఎంసి కసరత్తు

- **పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి**
- **జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్**

అంబర్ పేట, జూన్ 29 (నిఘా న్యూస్): రాబోవు ఆషాడ మాస బోనాల జాతరను పురస్కరించుకొని అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ సర్కిల్-16 అధికారులను ఆదేశించారు. డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతీ దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతతో కలిసి జోనల్ కమిషనర్ శనివారం అంబర్ పేట మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద ఎలాంటి ఏర్పాట్లను చేయాలనే విషయమై అధికారులతో చర్చించారు. రోడ్డుపై పడి ఉన్న రాళ్లు, మట్టికుప్పలను వెంటనే తొలగించాలని సూచించారు. దేవాలయం వద్ద పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డీసీ, మెడికల్ ఆఫీసర్ తో కలిసి పటేల్ నగర్ నాలాను ఆయన సందర్శించారు. నాలాలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో వరదనీరు సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. గ్రీన్ ల్యాండ్ హోటల్ వద్ద కట్టిన మ్యాన్ హోల్ ను సమాంతరంగా రోడ్డును ఏర్పాటు చేయాలని, అక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా రోడ్డు వెడల్పు చేయాలని అధికారులకు తెలిపారు. పటేల్ నగర్ చౌరస్తాలో గల ఆంజనేయస్వామి దేవాలయం పరిసరాలను జెట్టి పరిశీలించారు. అక్కడ నుంచి మూసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. నారాయణగూడ వైఎంసీఏ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. ప్రధానంగా వర్షాకాలం పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని చెప్పారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



వేములవాడ, జూన్ 29 (నిఘా న్యూస్): ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు, వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలాల అర్హులైన 208 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులను మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవితో కలసి పంపిణీ చేశారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎన్నికల కోడ్ వల్ల కాస్త ఆలస్యమైందని అన్నారు. ప్రభుత్వం సామాజిక బాధ్యతగా నిరుపేద బిడ్డలకు వివాహం జరిగినప్పుడు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా కళ్యాణ లక్ష్మి తోడ్పాటునందిస్తుంది అన్నారు. సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నా మన్నారు. ఇండ్లు లేని వారికి త్వరలోనే వాటి నిర్మాణానికి బీసీలకు ఐదు లక్షలు ఇతరులకు ఆరు లక్షల ఇవ్వడం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరయ్యాయి అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండు కూడా కొనసాగిస్తామన్నారు ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన అందిస్తామన్నారు.

తిరుమలనాథ స్వామి దేవాలయాన్ని.. పర్యాటక కేంద్రంగా మార్చండి

- **తిరుమలలో మాదిరిగా ఇక్కడా ఏడుకొండలు ఉన్నాయి**
- **ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి బిజెపి విజ్ఞప్తి**

వనపర్తి, జూన్ 29 (నిఘా న్యూస్): శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మార్చి అభివృద్ధి చేయాలని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము కోరారు. శనివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డిని బిజెపి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయానికి 200 సంవత్సరాల చరిత్ర ఉందని, ఈ దేవాలయం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని కోరారు. అక్కడే పార్క్, కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని, తిరుమలయ్య గుట్ట క్రాస్ రోడ్డులో శ్రీ ఆంజనేయస్వామి 58 అడుగుల విగ్రహం పెట్టడానికి ఐదు గుంటల భూమి ఇవ్వాలని కోరారు. తిరుమలయ్య గుడి దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి ఏటా భక్తుల రద్దీ పెరుగుతున్నదని, భక్తుల కోరికలు తీరుస్తున్న తిరుమల నాథుడి దేవాలయానికి తిరుపతి తిరుమలలో ఏడుకొండలు ఉన్నట్లుగా ఇక్కడ కూడా ఏడుకొండలు ఉన్నాయని చెప్పారు. తిరుమలయ్య గుట్ట అత్యంత అరుదైన, వృక్షజాతి, విలువైన ఔషధ మొక్కలు ఉన్నాయని, గతంలో ప్రభుత్వ ఆచార్యులు తిరుమలయ్య గుట్టలలో అత్యంత విలువైన ఔషధ మొక్కలతో పాటు సంజీవని మొక్కను గుర్తించి ప్రపంచానికి తెలిపారు. ఇక్కడ పార్క్ వల్ల భక్తులకు, ప్రకృతి ప్రేమికులకు వనపర్తి జిల్లా కేంద్ర ప్రజలకు ఆహ్లాదం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధ కల్పన, కవిత సుగురు లక్ష్మి, రాయన్న సాగర్ పీఎం రాము విజయ సాగర్ అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

ధర్మారం ఎంపీపీ కరుణశ్రీ

ధర్మపురి, జూన్ 29 (నిఘా న్యూస్): అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి మహోన్నత్తమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ధర్మారం మండల పరిషత్ అధ్యక్షురాలు ముత్యాల కరుణశ్రీ అన్నారు. ధర్మారం మండలంలోని కటికెనపల్లి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మిర్యాల రాజిరెడ్డి సన్మాన సభకు ముఖ్య అతిథిగా ధర్మారం ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ హాజరైనారు.ఈ సందర్భంగా శాలువాలతో పూలమాలలతో రాజిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు జీవితాన్ని ప్రసాదిస్తారని అన్నారు.గత 28 సంవత్సరాలుగా మిర్యాల రాజిరెడ్డి అంకితభావంతో పనిచేస్తూ తోటి ఉపాధ్యాయులచే,విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రశంసలు పొందటం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మల్లేశం, కరీంనగర్ డిఆర్డిఓ పీడీ శ్రీధర్, ధర్మారం,జూలపల్లి మండల విద్యాధికారులు ఛాయాదేవి,కవిత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పెసరి స్వప్న,పాఠశాల అధ్యాపక బృందం,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోతు ప్రభాకర్,బల్మూరి పద్మ,సత్యం, కర్ల భూంరెడ్డి,వీఎంశ్రీనివాస్,నూతిమల్లయ్య,నున్నావత్‌మోతిలాల్‌నాయక్ దశర థరెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు రవికుమార్ గంగారెడ్డి,రఫీ,ప్రభాకర్ రెడ్డి, రమాదేవి,జానకి,టీజీబీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, కరీంనగర్ రెడ్డి సంఘం నాయకులు మూల ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,ఎన్నం రాంరెడ్డి,ప్రజాప్రతినిధులు కాశెట్టి లావణ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కడపలో సిపిఎం శిక్షణా తరగతులు

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

కడప, జూలై 29 (నిఘా న్యూస్): జూలై 1, 2వ తేదీలలో కడపలోని ఎర్రకుక్కపల్లె ఉపాధ్యాయ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం.కడప జిల్లా కమిటీ పరిధిలోని ముఖ్య కార్యకర్తల రాజకీయ పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్లాసులకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎం.ఏ.గఫూర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ రెడ్డి సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కందారం మురళి హాజరై క్లాసులు బోధిస్తారని వారు తెలిపారు. ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.ఎన్.సుబ్బమ్మ, ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జి.శివకుమార్, కే.శ్రీనివాసు రెడ్డి, వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి, కే.సత్యనారాయణ, రాజా, లక్ష్మి, శ్రీను, విద్యార్థి, యువజన, కార్మిక, మహిళ, సంఘాల నాయకులు సుమారు వంద మంది కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

మడత రమా దంపతులకు పరామర్శ

ఇల్లందు, జూన్ 29 (నిఘా న్యూస్): ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రామ, మాతృమూర్తి బాలసాని సరోజ ఈనెల 22న మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ పలు వార్డు కౌన్సిలర్లతో మడత రమా గౌడ్ నివాసంలో కలిశారు. అనంతరం వారి తల్లి మృతి పై వివరాలను అడిగి వారిని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట లలిత శారద సిలివేరి అనిత సంద బిందు పాబోలుస్వాతి వాంకుడోత్ తార సామల మాధవి ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంద ప్రవీణ్ లాలు పాబోలు కిరణ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి కమ్యూనిటీ హాల్ పునః ప్రారంభం

అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 29 (నిఘా న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రం అబ్దుల్లాపూర్ గ్రామంలోని ఎస్ సి కమ్యూనిటీ హాల్ కు మరమ్మత్తు పనులు చేయించిన మండల ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ శనివారం కమ్యూనిటీ హాల్ ను పున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, గ్రామ కార్యదర్శి ప్రసాద్, ఏఈ సూర్యతేజ, బుర్ర లింగం గౌడ్, రమేష్ గౌడ్, గుండె లక్ష్మణ్, గుండె బాబయ్య, మంగళపల్లి మహేష్, గుండె శివ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో సిపిఎం ధర్నా

భువనగిరి, జూన్ 29 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి లో ఉన్న బొగ్గు గనుల వేలం పాటను ఆపాలని నేరుగా సింగరేణికి అనుసంధానం చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

న్యాయవాదుల శిక్షణ తరగతులు

భువనగిరి, జూన్ 29 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కోర్టులో న్యాయవాదుల శిక్షణ తరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే జయరాజు ప్రారంభించడం జరిగింది అనంతరం ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా ఉండాలని చట్టాల పట్ల నిరంతరం అవగాహన చేసుకోవడం అవసరమని పెంచుకోవాలని ఆయన అన్నారు. కొత్త చట్టాలలో కొన్ని చేరుకు మార్కులు అవసరమని అన్నారు. క్లాసులు హాజరైన సభ్యులందరికీ మూడు కొత్త చట్టాల బుక్కును రాపోలు భాస్కర్ తల్లి స్మారకార్థం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి నాగారం అంజయ్య, రాపోలు భాస్కర్,ఆలేరు ప్రెసిడెంట్ జూకంటి రవీందర్, ఎండి రహీం, శ్రీకాంత్, గోదా వెంకటేశ్వర్లు, బార్ ఉపాధ్యక్షులు కలకుంట్ల జయ కృష్ణ, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడువు సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, బోల్లపెల్లి కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి, ఎండి నిహాల్, బొట్టు వెంకటేశం, మేడబోయిన దాసు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష

పెద్దపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని, రైతులకు అలాగే గృహ వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ శాఖకు సంబంధించిన ఉన్నత అధికారులు ఎస్ఈ, డిఈ, ఏ డిఈ లు, ఏఈలు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించి తమ తమ విధుల్లో అప్రమత్తంగా లేకున్నా అజాగ్రత్తగా ఉన్నా బాధ్యత రహితంగా వ్యవహరించిన ఎవ్వరినీ ఉపేక్షించేదని ఆదేశించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ, డి ఈ, ఏ డి ఈ లు, ఏఈ లు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్, జూన్ 29 (నిఘా న్యూస్): ఉప్పల్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శివరంజని కళానిలయం గురువులు సంగీత రామకృష్ణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగపూజ, గణేశా కౌతం, బ్రహ్మాంజలి బృందావన నిలయేహ్, జతిస్వరం, దశావతార శబ్దం, రామాయణ శబ్దం, తిల్లాన అంశాలను కుమారి అద్విత శ్రీ, అక్షయ, శాన్వి, వర్షిణి, మహాలక్ష్మి, హర్షిత, హిమ ఉజ్వల, యువిక హరిణి, మిత్రవింద, శ్రావణి, శ్రీనిజ నిత్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రొఫెసర్ కుమార్ డాక్టర్.సుధాకర్ శ్రీలత భరణి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను ప్రోత్సహించారు.

పల్లవి పాఠశాలలో ఫైర్ లెస్ కుకింగ్ పోటీలు

బోడుప్పల్, జూన్ 29 (నిఘా న్యూస్): బోడుప్పల్ లోని పల్లవి మోడల్ స్కూల్ లో ఫైర్ లెస్ కుకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెఫ్ దీపక్ ప్రదాన్, చెఫ్ విశ్వతేజ, పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపల్ తనూజ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ముందుగా దీపప్రజ్వలనంతో ప్రారంభమైంది. చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి మంటను ఉపయోగించకుండా వంటకాన్ని పూర్తి చేశారు. చిన్నారులు చేసిన వంటకాలను న్యాయ నిర్ణేతలు నిర్ణయించిన పద్ధతి ప్రకారం రుచికరమైన, ఆకర్షణీయమైన, ఆరోగ్యవంతమైన, నిర్ణీత సమయంలో పూర్తి చేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధ బాంధవ్యాలు బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు గ్లాసులు అందజేత

మేడ్చల్, జూన్ 29 (నిఘా న్యూస్): పూడూరు గ్రామానికి చెందిన ఎన్నారై మజ్జిగ తిరుపతిరెడ్డి శనివారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పాటు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు, ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం తినేందుకు 400 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు గ్రామ మాజీ సర్పంచ్ బాబు యాదవ్, తన మిత్రుడు యాటవెల్లి మహిపాల్ రెడ్డితో కలిసి అందజేశారు. అతి త్వరలో వారికి షూ లు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. తానుజన్మించిన ఊరికి సేవా అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు తన వంతు సహకారంఅందిస్తున్నట్లు తిరుపతి రెడ్డి తెలిపారు. విద్యార్థులు బాగా చదివి మంచి స్థానాల్లో నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు శశికుమార్ యాదవ్,శ్రీకాంత్, న్యాయవాది దుందిగల్ల మహేందర్ నాయకులు గోపాల్ యాదవ్ వెంకట్రాంరెడ్డి, చెన్నాయాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై..

ప్రధాని మోడీ మౌనం ప్రమాదకరం

జూలై ఒకటిన రాజ్ భవన్ ముట్టడి: ఏ ఐ వై ఎఫ్

మేడిపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): అఖిల భారత యువజన సమాఖ్య మేడిపల్లి మండల సమితి సమావేశం బోడుప్పల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ మేడిపల్లి మండల అధ్యక్షుడు, కార్యదర్శి మనిదీప్, నాగరాజు మాట్లాడుతూ జాతీయస్థాయిలో మెడికల్ విద్య కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (అండర్ గ్రాడ్యుయేషన్) నీట్ పరీక్ష 2024 మే 5న నిర్వహించారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయగా తెలంగాణ రాష్ట్రం నుండి 7 లక్షల మంది విద్యార్థులు రాశారు. వీటి ఫలితాలు జూన్ 4 న విడుదల అవుతాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. కానీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4 న వెలువడగా అదే రోజు నీట్ ఫలితాలను ఎన్ టి ఏ విడుదల చేయడం జరిగింది. ఆ ఫలితాల్లో హర్యానా రాష్ట్రంలోని ఒక పరీక్ష కేంద్రంలో 8 మందికి 720 మార్కులకు గాను 720 రావడం అనేక అనుమానాలకు దారితీసింది. విద్యాశాఖ మంత్రి బాధ్యతగా 24 లక్షల మందికి సమాధానం చెప్పడం లేదు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీలు 30 నుంచి 40 లక్షలకు అమ్మడం దౌర్భాగ్యం అన్నారు. దీనిపై మాట్లాడలేని ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ క్షమపణ చెప్పాలన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. 24 లక్షల మందికి న్యాయం జరగాలంటే పూర్తిస్థాయిలో పేపర్ రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలన్నారు. ఎన్ టి ఏ ను రద్దు చేస్తూ. పేపర్ లీకేజికి కారణమైన వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పచెప్పాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం తెలంగాణ గవర్నర్ ను కలిసేందుకు యువజన, విద్యార్థి సంఘాల రాష్ట్ర బాధ్యులు రాష్ట్ర గవర్నర్ అపాయింట్మెంట్ కోరారు. కానీ వారు నిరాకరించిన నేపథ్యంలో 1వ తేదీన రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు ప్రీతమ్, రాజేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసవానికి మధ్య ఎడం ఉంటేనే తల్లి ఆరోగ్యం పదిలం

ప్రసూతి వైద్యనిపుణులు డా.శ్రీ తేజశ్రీ, డా.సుష్మిత



వికారాబాద్, జూన్ 29 (నిఘా న్యూస్): ప్రసవానికి ప్రసవానికి మధ్య రెండు సంవత్సరాల ఎడం పాటిస్తేనే తల్లి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్, తేజశ్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సుష్మిత స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు. సాధారణ ప్రసవమైన బాలింతలు, శస్త్ర చికిత్సతో ప్రసవమైన బాలింతలు మళ్లీ గర్భం దాల్చలనుకునేవారు, తప్పనిసరిగా రెండు సంవత్సరాల ఎడం పాటించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించకుంటే కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. సాధారణ ప్రసవమైన వారు రక్తస్రావాన్ని కి గురి అయ్యే ప్రమాదం ఉందని సూచించారు. శస్త్ర చికిత్సతో ప్రసవమైన వారిలో రక్తస్రావంతో పాటు, గర్భసంచి కి వేసిన కుట్లు పూర్తిగా మానక పోవడంతో అధిక రక్తస్రావం కావడం, తదితర వేరే అవయవాలకు అనారోగ్య సమస్యలు ఏర్పడడం, తల్లి గర్భంలో శిశువు తగిన మోతాదులో బరువు పెరగకపోవడం జరుగుతుందని వివరించారు. గర్భసంచికి వేసిన కుట్లు ఇచ్చు కొని పోవడంతో గర్భసంచి పగిలిపోయె ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. తల్లిపాలు సైతం సరియైన మోతాదులో ఉత్పత్తి కావని పేర్కొన్నారు. కావున ప్రసవమైన అనంతరం డాక్టర్లు సూచించిన ప్రకారం ఆరు నెలల పాటు ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు, బి కాంప్లెక్స్ మాత్రలు తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. దీంతోపాటు పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా తీసుకోవాలని హితబోధ చేశారు. బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం కోసం అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, జిల్లాస్థాయి ఆసుపత్రులలో సైతం మాత్రలు, పాటించవలసిన తదితర పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. కాపర్టీ పద్ధతి, మాత్రలు, అంతరసుదులు అందుబాటులో ఉన్నాయని, పైన సూచించిన సాధనాలను, డాక్టర్లు సూచించిన ఆరోగ్య నియమావళిని అందరూ బాలింతలు పాటించి, పండంటి శిశువులను జన్మనిచ్చి తల్లి శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

భూసేకరణను వేగవంతం చేయాలి

జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నోటీసులు జారీ చేసి డిమాలేషన్ కు ఆదేశించడం జరిగింది. అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. భవన నిర్మాణ అనుమతులను ప్రభుత్వం అందుబాటులో చేసిందని నిర్మాణ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అనుమతులు పొంది నిర్మాణపరంగా ముందుకు సాగాలని కోరారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణ భూసేకరణ జంక్షన్ల సుందరీకరణ భవన నిర్మాణ అనుమతుల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్న జోన్‌లో వాహనాల వినియోగం పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా రహదారుల విస్తరణను ప్రాధాన్యతగా చేపట్టాలన్నారు. ఇందుకోసం భూసేకరణను వేగవంతం చేయాలని, ప్రభుత్వం కల్పించిన టీడీఆర్ వెసులుబాటును యజమానులకు వివరించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. భవన నిర్మాణ అనుమతులను సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. జోన్‌లోని పలు ప్రాంతాల సుందరీకరణను వేగవంతం చేయాలని, ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ మల్లిఖార్జున్, ఏసీపీ సురేందర్‌రెడ్డి, ఇతర ఏసీపీలు, న్యాక్ ఇంజినీర్లు, ఏసీపీలు పాల్గొన్నారు.

రైతు భరోసాపై సూచనలు స్వీకరించిన డీఏవో

కారేపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): రైతుల అభిప్రాయాలను అనుగుణంగా రైతు భరోసా అమలు ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. శనివారం కారేపల్లి సొసైటీ కార్యాలయ అవరణంలో రైతు బంధుపై అభిప్రాయ సేకరణకు ప్రత్యేక మహాజన సభను సంఘం అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాధికారి విజయనిర్మల హాజరై మాట్లాడుతూ రైతు భరోసా పధకం రూప కల్పనకు రైతుల సలహాలు, సూచనలు తీసుకుటుందన్నారు. రైతు బందులో అనర్హులు లబ్ధి పొందుతున్నారనే అరోపణలపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల సూచనలు తీసుకుంటుందన్నారు. కారేపల్లిలో జరిగిన మహాజన సభలో రైతుల సూచనలను క్రోఢీకరించి ప్రభుత్వానికి పంపటం జరుగుతుందన్నారు. సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు భరోసాలో ఎకరాకు రూ.15వేలు రైతుకు అందించే క్రమంలో అర్హులకు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతులకు పంటల భీమా అమలు చేసి ఆదుకోవాలని కోరారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా, రుణమాఫీ అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, ఏవో కే.ఉమామహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిష్టార్ ఎన్.ఉషారాణి, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు పీ.జగదీష్ కుమార్, వీ.ఇందుమతి, సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, ఇల్లంగి పాప, బానోతు హీరాలాల్, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, వడ్డే ఆదిలక్ష్మి, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బల్లు హనుమంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, వడ్డే అనంతరామయ్య, బానోత్ వీరభద్రం, పాలిక లింగయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, బీఆర్ఎస్ నాయకులు పెర్ని వెంకటేశ్వరరావు, సుడిగాలి మన్మధరావు,సీపీఐ నాయకులు చెన్నంశెట్టి బూషయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమ గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్, స్వర్గీయ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు.

-గోల్నాక, జూన్ 29 (నిఘా న్యూస్):

అరూరు పాల సంఘం చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక

వలిగొండ, జూన్ 29 (నిఘా న్యూస్): వలిగొండ మండలం ఆరూరు పాల సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రెబ్బసు సత్యనారాయణ గెలుపొందడం జరిగింది. అదేవిధంగా డైరెక్టర్లుగా పెద్దింటి మురళీధర్ రెడ్డి, బోగారం చంద్రయ్య, గొడ్డెట్టి కిష్టయ్య, చాడ అండాలు, డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా చైర్మన్ రెబ్బసు సత్యనారాయణను డైరెక్టర్లను ఘనంగా సన్మానించడం ఈ కార్యక్రమంలో ఎన్నికైన చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తూ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు నరసింహారెడ్డి ఓ బి సి మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి రవి గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ మాజీ సర్పంచ్ చెమ్మయ్య మాజీ ఎంపీటీసీలు చంద్రయ్య బైకాన్ని ముత్యాలు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి మండల నాయకులు ఆవుల సత్యనారాయణ నిమ్మల స్వామి మైపాల్ సంతోష్ బత్తిని వెంకటేష్ బోగారం భూపాల్ బై కాని మల్లేశం వల్లపు హరికృష్ణ మారగోని శ్రీను చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ అందజేసిన ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డుకి చెందిన వెంకట నరేష్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.55 వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. ఈ మేరకు వైద్య చికిత్సకి సహకారం అందించిన ఎమ్మెల్యే గాంధీకి లబ్ధిదారుడు వెంకట నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్స్ శ్రీనివాస్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నూతన చర్చిను ప్రారంభించిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్.

- మతసామరస్యానికి ప్రాధాన్యత
- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో సర్వమత సమప్రాయాన్నితకు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప బ్లాక్ 33 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రీస్తు సంఘం చర్చ్ ను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పాస్టర్ వందన్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆ కరుణామయుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వందన్ కుమార్,మెషిక్,మూర్తి, చిట్టిబాబు,సతీష్,జమ్మయ్య, మహేష్, జయమ్మ,రాజు, రామకృష్ణ,రాజు,ఆనంద్, శ్రీరాములు, ధీరజ్, సందీప్, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

- భాధ్యులను కఠినంగా శిక్షించాలి
- జై భారత్ పార్టీ టెక్కలి నాయకుడు పరమేశ్వరరావు

శ్రీకాకుళం, జూన్ 29 (నిఘా న్యూస్): దేశ వ్యాప్తంగా మే 5 జరిగిన వైద్య విద్య పరీక్ష రద్దు చేసి,లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని మరలా 24 లక్షల మంది విద్యార్థుల మనోవేదన అర్థం చేసుకుని నీట్ పరీక్ష మరల నిర్వహించాలని జై భారత్ నేషనల్ పార్టీ టెక్కలి నియోజక వర్గం నాయకుడు బైపల్లి పరమేశ్వరరావు డిమాండ్ చేశారు.శనివారం శ్రీకాకుళం జిల్లా కలక్టర్ డా. మంజీర్ జీలాని సమూన్ కు కలిసి టెక్కలి నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ నాయుకుడు బైపల్లి పరమేశ్వరరావు కోరారు.ఎప్పుడు లేని విధంగా ఈ సారి అత్యధికంగా మన దేశంలో 24,06,079 మంది విద్యార్థులు నీట్ పరిక్షకు ధరకాస్తు చేశారు. పరీక్ష లీకేజీ విషయంలో దేశం మొత్తం పరీక్ష రాసిన విద్యార్థులు, తల్లి తండ్రులు ఎంతో ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఈ మధ్యనే రాజస్థాన్ కి చెందిన 10 మంది నిందితులను సీబీఐ అరెస్ట్ చేయగా,ఇంకెంతో మంది నేరస్థులు ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష రద్దు చేయకుండా ఎలా ముందుకు వెళ్తారని ప్రశ్నించారు.నీట్ ఆశావహులు, వారి తల్లిదండ్రులు వ్యధను దృష్టిలో పెట్టుకొని పరీక్షను రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ని కలిసి విననిపత్రాన్ని అందచేశారు. ఇది ఒక పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మాత్రమే కాదని, వైద్య విద్యా వ్యవస్థలు మన జీవితంలో బాగమని, అందుకే సగటు మనిషిగా తన వంతు బాధ్యతగా నీట్ విద్యార్థులకు న్యాయం జరగాలని కోరుకుంటున్న అని తెలియచేశారు.

పోలీసుల పదవీ విరమణ సన్మాన సభ

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

తిరుపతి, జూన్ 29 (నిఘా న్యూస్): జిల్లా పోలీస్ శాఖ నుండి ఎనిమిది మంది పోలీసు అధికారులు పదవీ విరమణ పొందినారు. వారిని పోలీసు అతిధిగృహం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఘనంగా సన్మానించి, ఆత్మీయ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ అద్భుతమైన సేవలు 32, 42 సంవత్సరాలు కూడా సర్వీస్ చేసిన పోలీస్ అధికారులు అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. అందరి అనుభవాలు ఈ సభ ద్వారా పంచుకోవడం జరిగింది. పోలీసుల్లో మంచి చేయాలని తపన ఎక్కువగా ఉంటుంది. సమాజం నుంచి ప్రజల నుంచి అధికారుల నుంచి కూడా ఒత్తిడి ఉంటుంది. మన ఉద్యోగంలో మంచిగా సర్వీస చేస్తే మంచి చేశామని భావంతో తృప్తిగా ఉంటుంది.కుటుంబ సహకారం ఉంటేనే అందరు ఉద్యోగం బాగా చేస్తారు. మీ యొక్క సతీమణులందరికి కూడా నా హృదయపూర్వక నమస్కారాలు. పోలీసులు కఠినంగా ఉంటారు కానీ, లోపల ఉన్న హృదయం కరుణతో ఉంటుంది. కఠినంగా ఉండకపోతే ఉద్యోగం నడవదు, రిటైర్మెంట్ తీసుకున్నటువంటి సిబ్బంది మీ పిల్లల్ని పోలీస్ శాఖలో ఉద్యోగం చేయుటకు ప్రోత్సహించండి. పోలీస్ శాఖకు మంచి చేస్తే మీకు భగవంతుడు మంచి చేస్తాడు. పోలీసు ఉద్యోగం అంటేనే నిత్యం ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగం. విధి నిర్వహణలో ప్రజాసేవ కోసం రకరకాలుగా ఎన్నో ఘర్షణలు ఎదుర్కొని సమాజ సేవ కోసం అహర్నిశలు తమ కుటుంబాన్ని కూడా వదిలి సేవ చేశారు. మీ సేవలు మరువరానివి. ముఖ్యంగా పిల్లలు ఒకటి గుర్తుంచుకోవాలి తల్లితండ్రులు పడే కష్టాన్ని గుర్తించి వారి ఆశయాలను మీ ఆశయాలుగా చేసుకుని వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపుతారని ఆశిస్తున్నాను. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. రేపటినుండి మీరందరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా మీ శేష జీవితాన్ని గడపాలని ఆశిస్తున్నాను. పిల్లలు తమ తల్లిదండ్రులను పదవి విరమణ తర్వాత బాగా చూసుకోవాలని, జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, విమల కుమారి నేర విభాగం,పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు సంఘం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలను ఏజెన్సీ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలి

ఎటపాక, జూన్ 29 (నిఘా న్యూస్): ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ ఖాళీలను ఏజెన్సీ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలనీ ఏ టి ఏ మండల అధ్యక్షులు కాకరాజు పేర్కొన్నారు. శనివారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ఎటపాక మండల కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా కాక రాజు మాట్లాడుతు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మెగా డీఎస్సీ- 2024 లో భాగంగా 16347 పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించడం జరిగింది అయితే మన్యం ప్రాంతంలో రెండు వేల పైచిలుకు ఖాళీలను గుర్తించడం జరిగింది ఏజెన్సీ ప్రాంత ఖాళీలను ఏజెన్సీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని అందుకు గాను ఏజెన్సీ ప్రాంత నిబంధనల మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా జనరల్ విభాగంలో ఏజెన్సీ పోస్టులను గిరిజనేతరులతొ భర్తీ చేసినట్లయితే ఆదివాసి నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తీవ్ర నిరాశలో ఉన్న ఆదివాసి యువత రాజ్యాంగేతర శక్తులుగా మారే ప్రమాదం ఉంది అటువంటి దుస్థితికి వారిని నెట్టివేయకుండా రాజ్యాంగం ఏజెన్సీకి కల్పించిన ప్రత్యేక చట్టాలను అనుసరించి డిఎస్సి 2024 ను భర్తీ చేయాలని అన్నారు. దీని పై ఆదివాసి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడిన నూతన ఎమ్మెల్యేలందరూ టిఎస్సి తీర్మానం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరించే మార్గాలను వెంటనే చేపట్టి ఏజెన్సీ నిరుద్యోగ యువతకు తగు న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కట్టం వెంకటేశ్వర్లు,ఇరకం కాంతరావు, పండా కిరణ్, ఆప్కా నాగేశ్వరరావు, రాజశేఖర్ పొడియం రామకృష్ణ, తుర్రం రజని, సంఘం గంగాభవాని, గొంది లక్ష్మి, పోడియం కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మొదలైన రబ్బరు చెప్పుల యువత రాజకీయం

దమ్మపేట, జూన్ 29 (నిఘా న్యూస్): రబ్బరు చెప్పులు వేసుకున్న యువతతో రాజకీయాలు చెపిస్తానన్న జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటల స్ఫూర్తితో దమ్మపేట మండల కేంద్రంలో ఓ కొత్త ఉద్యమం మొదలైనట్టు తెలుస్తుంది.ఇప్పటికే అనేక వివాదాలకు కేంద్రంగా, అవినీతి పాలనకు అడ్డాగా మారిన గ్రామ పంచాయితీ పాలనకు చరమగీతం పాడేందుకు గ్రామయువత సిద్ధం అయ్యింది. ఆదివారం దమ్మపేట రైతు వేదిక వద్ద దమ్మపేట గ్రామానికి చెందిన యువకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే ఈ సమావేశానికి రావాలని యువతకు ప్రత్యేక ఆహ్వానం పంపారు.అలానే గ్రామ పెద్దలకు, శ్రేయోభిలాషులు సైతం ఈ సమావేశంలో పాల్గొని తమ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. పలువురు యువతకు భహిరంగ మద్దతు ప్రకటించగా, మరికొందరు అంతరంగికంగా బలపరుస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. దీనితో అధికార కాంగ్రెస్ పార్టీలో అలజడి మొదలైంది.ఇప్పటికే నాలుగు వర్గాలుగా ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ మండలమంత స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నప్పటికీ మేజర్ గ్రామ పంచాయితీలో ఎన్నికలు అంటే భయపడే పరిస్థితులే నెలకొన్నయి. స్థానికంగా ఏదో ఒక వర్గానికి టిక్కెట్ ఇచ్చిన మరొకరు ఓడించటం ఖాయంగా కనిపిస్తుంది.మరోవైపు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయటానికి అభ్యర్థులు వెతుకులాట ఆడే పరిస్థితులే వుండగా అల అని పోటీచేసిన వారికి పార్టీ పెద్దలు,మండల స్థాయి నాయకులు ఎంతమేరకు సహకరిస్తారు అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఒక వేళ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీచేసి గెలిచిన వారు తిరిగి మళ్ళీ అధికార పార్టీలోకి పోతారు అనే మాట గ్రామంలో పెద్ద ఎత్తున వినిపిస్తుంది. ఇలా పలువురు పెద్దలు తమ అభిప్రాయాలను యువత తో పంచుకుంటూ యువత ఐకమత్యంగా పోరాడితే గెలుపు మీదే అంటూ భరోసా ఇస్తున్నారు. ఈదశలో మన దమ్మపేట మన బాధ్యత అనే నినాదంతో ముందుకు వచ్చిన యువతకు తమవంతు సహాయం ఉంటుందని, అన్నివిధాల అండగా ఉంటామని వెనుకనుండి ప్రోత్సహిస్తున్నారు. దీనితో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారు గ్రామ యువత.

కమిషనర్ రాములు సేవలు అభినందనీయం

ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్, జూన్ 29 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు సేవలు అభినందనీయమని మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు పదవి విరమణ కార్యక్రమాన్ని స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని కమిషనర్ రాములు దంపతులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి కమిషనర్ రాములు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కమిషనర్ రాములు కరీంనగర్ మున్సిపాలిటీలో పని చేసిన అప్పటి నుంచి తనకు తెలుసని, విధి నిర్వహణల పట్ల కమిషనర్ రాములు అంకిత భావంతో పని చేశారని గుర్తు చేశారు. ఏ మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసేటప్పటికీ ఆ మున్సిపాలిటీ అభివృద్ధికి రాములు ఎంతో కృషి చేశారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం రాములు తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గొల్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో కమిషనర్ రాములు చేసిన సేవలు అమోఘమని, రెండేళ్లలో గుండ్ల పోచంపల్లి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాములు దంపతులను మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇదేవిధంగా మేడ్చల్ మున్సిపల్ నాగిరెడ్డి పదవి విరమణ పొందుతున్న గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములను కలిసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బిజెపి కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

రోజుకు వేయి ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశం

సంగారెడ్డి, జూన్ 29 (నిఘా న్యూస్): ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఒక వేయికి తగ్గకుండా పెండింగ్ లోఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారించాలని, ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలనీఆదేశించారు. సక్సేషన్ పెండింగ్ ,మ్యుటేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ వున్నా దరఖాస్తులు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా ప్రణాళికా బద్ధంగా, ప్రతిరోజూ పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేసి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో డి ఆర్ ఓ పద్మజా రాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రషన్ అధికారి పరమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ ఈఓని కలిసిన ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి, జూన్ 29 (నిఘా న్యూస్): టీటీడీ ఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్యామలరావును తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ తుడా చైర్మన్ ఎన్వీ ప్రసాద్ లు టీటీడీ పరిపాలన భవనం లో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో అరణి శివకుమార్ పాల్గొన్నారు.ం

మాదాపూర్ లోని శిల్పారామంలో ప్రదర్శిస్తున్న కళారూపాలు.

శిల్పారామంలో అలరించిన నృత్య రూపాలు

శేరిలింగంపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఒడిసి, భరతనాట్యం నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. బెంగళూరు నందికి చెందిన భరతనాట్య గురువర్యులు ప్రతిభ రామస్వామి వారి శిష్య బృందం ప్రదర్శించిన కళారూపాలు అందులో భాగంగా భరతనాట్య ప్రదర్శన,ఆనంద నర్తన గణపతిమ్, త్రిమూర్తి అంజలి, నటనవాడినల్,దేవీస్తుతి, మహాదేవ కాంచీపురాధీశ్వర, సప్తస్వర, వర్ణం తదితర అంశాలను అవంతిక, ధన్య, పూజ, సంజన,శ్రావ్య ప్రదర్శించి మెప్పించారు. కోల్కతా నుడి విచ్చేసిన ఒడిసి నృత్య కళాకారిణి ఆత్రేయీ దత్త,ఒడిసి నృత్య ప్రదర్శనలో మంగళాచరణ్, మధురాష్టకం, మోక్ష అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

లోక్అదాలత్ లో 133 కేసులు పరిష్కారం

టెక్కలి, జూన్ 29 (నిఘా న్యూస్): జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా 133 కేసులు పరిష్క రించబడ్డాయని టెక్కలి ఇంచార్జీ సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కోర్టుల సముదాయం, టెక్కలిలో ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి, టెక్కలి జె. శ్రీనివాసరావు అధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో రెండు బెంచ్ లు ఏర్పాటు చేశారు. ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి, టెక్కలి జె.శ్రీనివాసరావు అధ్యక్షతన ఒక బెంచ్, జూనియర్ సివిల్ జడ్జి, టెక్కలి ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి మల్ల అధ్యక్షతన మరో బెంచ్ ఏర్పాటు చేశారు. రెండు బెంచ్ లలో కలిపి మొత్తం 133 కేసులు పరిష్కరించారు. అందులో సివిల్ కేసులు పది, క్రిమినల్ కేసులు అరవై ఒకటి, ఎక్సయిజ్ కేసులు ఏడు, ప్లీ బార్గయినింగ్ ద్వారా రాజీ అయిన కేసులు నలభై ఒకటి, చెక్ బౌన్స్ కేసులు ఆరు, మనోవర్తి కేసు ఆరు, హిందూ మ్యారేజ్ ఓ.పి కేసు ఒకటి, పి.యల్.సి లు ఒకటి పరిష్కరించిన కేసుల్లో ఉన్నాయని అన్నారు. 35,69,610 ముప్పై అయిదు లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల పది రూపాయిలు పరిష్కరించబడిన మొత్తం అమౌంట్. ఈ అదాలత్లో సభ్యులుగాఎస్. రాజన్నయుడు, ఎస్.దివాకర్, బి.శ్రీనివాసరావు, టెక్కలి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు డి.వి.వివేకానంద ఇతర న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో.. సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన

దమ్మపేట, జూన్ 29 (నిఘా న్యూస్): దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాల లో సికిల్ సెల్ ఆనీమియాపై విద్యార్థినిలకు శనివారం ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా సికిల్ సెల్ ఆనీమియా అనే వ్యాధి ఎమోగ్లోబిన్ పై ప్రభావితం చేసే రుగ్మతల సమూహం అని రక్తహీనత విపరీతమైన కడుపునొప్పి చేతులు కాళ్లకు వాపులు రావడం తరచూ ఇన్ఫెక్షన్ గురి కావడం పెరుగుదలలో లోపం దృష్టిలోపం మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే అది సికిల్ సెల్ ఆనీమియాగా గుర్తించాలన్నారు వెంటనే సమీపము గల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాలని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోలెం శ్రీనివాసరావు రమణ, శ్యామల లత ,వెంకటరమణ రామకృష్ణ వీరభద్రం, శ్రీను కృష్ణ ప్రసాద్ రత్న అనూష, దేవి, రమాదేవి, అనుజ్ఞ జ్యోతి రజిని, సత్యవతి సురేష్ ,కృష్ణ చరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మానసిక ఒత్తిడిని పోగొట్టాలి.

ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్.

ముస్తాబాద్, జూన్ 29 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో నో బ్యాక్ డే సందర్భంగా బాలల సభను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఆట పాటలతో అలరించారు అదే విధంగా తమ ఉపన్యాసాలతో అందర్నీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు చదువుకు మాత్రమే అంకితం కాకుండా విద్యతోపాటు మానసిక ఉల్లాసం కూడా అవసరమేనని సూచించారు. పిల్లలందరూ అన్ని క్రీడా కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

డీఎస్ మృతి తీరని లోటు మాజీ మేయర్ కార్తీక రెడ్డి.

సికింద్రాబాద్, జూన్ 29 (నిఘా న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో డి శ్రీనివాస్ చెరగని ముద్ర వేసుకున్నారని, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి అని మాజీ మేయర్ బండ కార్తీక అన్నారు. ఈ శనివారం మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ పార్థివ దేహానికి బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, కొనే సంపత్, కిరణ్ గౌడ్, చింటూ తదితరులు ఉన్నారు.

పేదలకు రేషన్ సక్రమంగా అందాలి

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, జూన్ 29 (నిఘా న్యూస్): రేషన్ డీలర్ల సమస్యల్ని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. గత ఐదేళ్లలో రేషన్ డీలర్లు పలు సమస్యల్ని ఎదుర్కున్నారని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు రేషన్ సక్రమంగా అందించాలన్నారు,రేషన్ డీలర్ల కమిషన్ పెంపు, డీలర్ లకే లాగిన్ అవకాశం కల్పించే అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, గిరిబాబు, నాగరాజ శెట్టి, డిటీ సురేంద్ర, టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, టిడిపి నాయకులు నగేష్,మహేష్ యాదవ్,జనసేన పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి,కెఎంకే లోకేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఆర్టీసీ నేత ప్రభాకర్ రెడ్డి

రాజేంద్రనగర్, జూన్ 29 (నిఘా న్యూస్): మూడున్నర దశాబ్దాల పాటు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కార్మిక నాయకునిగా కార్మికుల పక్షాన నిలిచి తెలంగాణ మజ్దూర్ యూనియన్ లో అనేక హోదాలలో రీజినల్ జోనల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి శనివారం పదవి విరమణ చేసిన ఎద్దుల ప్రభాకర్ రెడ్డి.ఈ మేరకు డిపో ఆవరణలో ప్రభాకర్ రెడ్డి వీడ్కోలు అభినందన సభను ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ డిపో మేనేజర్ శ్రీనాథ్ గౌడ్,ఇతర సిబ్బంది, కార్మికులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి పూలమాలలతో కుటుంబ సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక నాయకులు మాట్లాడుతూ డిపో కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు.ప్రభాకర్ రెడ్డి ఎద్దుల మాట్లాడుతూ..పదవి విరమణ పొందిన కానీ కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. తన పదవి విరమణ మాత్రమే జరిగిందని, తమతో బంధం అలాగే కొనసాగుతుందన్నారు. మూడున్నర దశాబ్దాల పాటు తనకంటూ ఓ గౌరవాన్ని ఇచ్చి ప్రతి ఒక్కరు ఎంతో ఆప్యాయంగా ఓకే కుటుంబంలా ఉండేవారమని, గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సూశిల డిపో కార్మిక నాయకులు అంజయ్య ఆనంతయ్యా రామకృష్ణ ఎస్.ఆర్.రెడ్డి తో పాటు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

పిడమర్తి రవి డిమాండ్

మేడ్చల్, జూన్ 29 (నిఘా న్యూస్): జనాభా ప్రతిపాదికన మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఎస్సీ వార్డులో మాదిగ జేఏసీ నేత కౌన్సిలర్ మారేపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో మాదిగ జెఎసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధించేవరకు మాదిగల ఐక్యతను చాటాలని కోరారు. మాదిగలకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పిస్తే నష్టం జరిగే అవకాశం ఉందని. అంతేకాకుండా ఏడు శాతం రిజర్వేషన్ ఇస్తే బిజెపి ఇచ్చినట్లు అవుతుందని. రాష్ట్ర ప్రభుత్వానికి ఘనత దక్కాలంటే 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని పిడమర్తి రవి కోరారు. లంబాడి ఎస్టీ జనాభా 25 లక్షలు ఉంటే గత ప్రభుత్వం వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని, రాష్ట్రంలో మాదిగల జనాభా 60 లక్షలు ఉందని , దీని ప్రకారం 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. మాదిగల కు రాష్ట్రంలో గతంలో రిజర్వేషన్ ఏడు శాతం ఉండటం వల్ల మాదిగలు అన్ని విధాలుగా నష్ట పోయారని అన్నారు, ఆంధ్రప్రదేశ్ లో అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల వారీగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రంలో జిల్లా వారీగా చూస్తే మాదిగల జనాభా ఎక్కువ ఉంటుందని, అయితే అక్కడి మాదిరిగా కాకుండా సీఎం ఇచ్చిన హామీ ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు పెంపుపై చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు ఉపేందర్, కుమార్ ఐలయ్య శ్రవణ్ కుండ భానుచందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వ ప్రోత్సాహం

రసాయనిక ఎరువుల వాడకం ఆరోగ్యానికి హానికరం

చంద్రగిరి, జూన్ 29 (నిఘా న్యూస్): ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి దాని ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకుందామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న ఎస్సీ పేద రైతులకు తిరుపతి రూరల్ మండలం తన పల్లి సమీపంలోని రఘునాథ రిసార్ట్స్ లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ప్లాస్టిక్ పట్టాలు, డ్రమ్ములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహించటమే లక్ష్యంగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకం వలన ఆరోగ్యానికి హానికరం కలుగుతుండటంతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా లభ్యమయ్యే ఆకులు, అలుములు పశువుల మూత్రం, పేడ,పుల్లటి మజ్జిగ,బెల్లం, మిరపకాయలు వంటి వాటితో ఘన, ద్రవ బీజామృత, జీవామృతాలను, కషాయాలను పెద్ద మొత్తంలో తయారు చేయడానికి డ్రమ్ములను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. పండించే పంటలను నాణ్యతగా నూర్పిడి చేసుకోవడానికి ప్లాస్టిక్ పట్టలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలకు గాని, ధాన్యాలకు గానీ మంచి డిమాండ్ ఉన్నట్లు చెప్పారు.వీటి ద్వారా అధిక ధరలు కూడా పొందవచ్చు అన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని కోరారు.ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే సహాయ సహకారాలు అందించటానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా పథక మేనేజర్ షణ్ముగం, వ్యవసాయ అధికారిణి మమత,అదనపు ప్రాజెక్టు మేనేజర్ పట్టాభి రెడ్డి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది స్వామి కొండయ్య,శ్రీదేవి, అయ్యప్ప నాయుడు రంగయ్య పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

కాలువలపై ఆక్రమణలు తొలగించండి

మున్సిపల్ కమిషనర్ అదితిసింగ్

తిరుపతి, జూన్ 29 (నిఘా న్యూస్): తిరుపతి నగరంలోని కాలువలపై ఆక్రమణలను తొలగించి పూడిక తీసే పనులు వేగవంతం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి నగరంలోని వివి మహాల్ రోడ్డు, భవానీ నగర్, రైల్వే కాలనీ, సాయిరామ్ వీధి ప్రాంతాల్లో శనివారం విస్తృతంగా కమిషనర్ పర్యటించి శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. వివి మహాల్ రోడ్డుకు ఇరువైపుల వెలుతున్న ప్రధాన కాలువలపై ఆక్రమణలు తొలగించి, అటు తరువాత పూర్తి స్థాయిలో సిల్ట్ తొలగించి, ఎలాంటి ఆంటకాలు రాకుండా కాలువల్లోని మురికి నీరు ప్రవహించేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. దేవేంద్ర థీయోటర్ ప్రక్కన వెలుతున్న ప్రధాన కాలువలో కేబుల్ వైర్లు, ఇతర పైప్ లైన్లు మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా వుండడం గమనించి, వాటినన్నింటిని క్రమబద్ధికరించి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కాలువలపై ఆక్రమణలు నిర్మించుకోవడమే కాకుండ వ్యర్థనాలను నేరుగా కాలువల్లోకి వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలన్నారు. కాలువల్లో పేరుకు పోయిన చెత్తను, ప్లాస్టిక్ బాటిల్లను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంచించాలన్నారు. కాలువల్లో వ్యర్థలు వేయకుండా ప్రజలకి అవగాహన కల్పించాలని, ప్రతిరోజు నీర్ణిత సమయాల్లో చెత్తను సేకరించేందుకు పారిశు ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలన్నారు. తిరుపతి పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, నగర పరిశుభ్రతకు అందరం కలిసి శ్రమిద్దామని ఈ సందర్భంగా కమిషనర్ అదితిసింగ్ ప్రజలనుద్దేశించి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ శ్రావణి, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు

వరంగల్, జూన్ 29 (నిఘా న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో శనివారం భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరే విధంగా బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పూసర్ల శ్రీమాన్, మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, మండల నాయకులు నూనె అనిల్ వివిధ మోర్చా నాయకులు పలు గ్రామాల నాయకులు, బీజేవైఎం నాయకులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అక్రమాలపై విచారణ జరిపించాలి

చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కలిసిన టిడిపి నాయకులు

చిత్తూరు, జూన్ 29 (నిఘా న్యూస్): చిత్తూరు జిల్లాలో కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సుమిత్ కుమార్ ను టిడిపి నాయకులు వెళ్లి కలిసి అనేక ప్రజా సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో విస్తరిస్తున్నటువంటి డయేరియా ను కంట్రోల్ చేసి, తక్షణం గ్రామాల్లో పారిశుధ్యం పనులని మెరుగు పరచాలని, సీజనల్ డిసీసెస్ ను అరికట్టడానికి తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ సిబ్బంది వైద్యారోగ సిబ్బంది, గ్రామాల్లో నిత్యం పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. మందులు, మాత్రలు అన్నీ కూడా అందుబాటులోకి పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న గంజాయి వ్యాపారస్తుల పైన ఉక్కు పాదం మోపి ,యువత భవిష్యత్తును కాపాడాలని. గంజాయి ఫ్రీ జిల్లాగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో విద్యుత్ శాఖలో దాదాపు 700 ఉద్యోగాలని ఎన్నికలకు ముందు భర్తీ చేసి లక్షలాది రూపాయలు చేతులు మారిన విషయాన్ని, ఇందులో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాత్రని మరి వైఎస్ఆర్సిపి నాయకులు పాత్రని జిల్లా కలెక్టర్, దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖలో జరిగినటువంటి నియామకాలలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారిందని, అదేవిధంగా నిరుద్యోగులకి మోసం చేశారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. పూతలపట్టు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్ల సంఖ్య పెంచి, విద్యార్థులకు సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమస్యలను జిల్లా కలెక్టర్ గారికి వివరించగా సావధానంగా విని పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా అభివృద్ధి కోసం మీ అందరి సహకారం కూడా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయచంద్ర నాయుడు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి నాయకులు సురేష్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులతో ఇబ్బంది లేకుండా చూడాలి

కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్, జూన్ 29 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో గల 40వ డివిజన్లో శనివారం దసరా రోడ్ లో స్మార్ట్ సిటీ పనుల కింద నిర్మిస్తున్న డ్రైనేజీలు ఇంటి యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డ్రైనేజీకి రోడ్డుకు మధ్యన ఎగుడు దిగుడు లేకుండా రాళ్లను తొలగించి సమాంతరంగా మట్టిని నింపాలని కాంట్రాక్టర్ సిబ్బందికి 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలియపరిచారు ఇండ్ల ముందు రాళ్లు వేసినారని సమాంతరంగా మట్టిని పోయలేనందున ఎగుడు దిగుడుగా ఉండటం వలన నడవడానికి వీలు లేకుండా ఉందని ఇంటి యజమానులు అందరూ కలిసి కార్పొరేటర్ మరుపల్ల రవి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి దసరా రోడ్డు ప్రాంతాన్ని సందర్శించి నిర్మాణంలో మిషన్ భగీరథ కనెక్షన్లు తొలగిపోతే వెంటనే అమర్చాలని వాటర్ లైన్ మెన్ సమ్మయ్యకు కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు దాసి సదానందం రవి జవాన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

పనులను పరిశీలించిన కమిషనర్ హనుమంతరావు

వరంగల్, జూన్ 29 (నిఘా న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, ప్రగడ హనుమంతరావు శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కమిషనర్ ఆలయ కె.శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గోవులకు గడ్డి పెట్టి ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో కమిషనర్ హనుమంతరావుకి ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ టి. శ్రీకాంతా రా, సహాయ కమిషనర్ రామాల సునీత, మేడారం ఈవో టి రాజేంద్రం, ఇన్స్పెక్టర్లు సంజీవరెడ్డి, అనిల్ కుమార్, ఐ పి ఆర్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జగన్, రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాములు, డిపిఆర్ఓ కిరణ్మయి, దేవాలయ సిబ్బంది హాజరయ్యారు. అనంతరం కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి మాడ వీధుల పనులపై అర్చకులతో చర్చించారు. భద్రకాళి ఆలయంలో 30 కోట్ల వ్యయంతో మాడవీధుల పనులు చేపడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మాడవీధుల పనులు ప్రారంభమయ్యాయి. భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు వివరించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను కమిషనర్ పరిశీలించారు. ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇంకా ఆలయ అభివృద్ధికి అవసరమైన పనులు నిధులు వివరాలతో నివేదిక సిద్ధం చేసి పంపాలని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తర్వాత మాడవీధుల పనులు కమిషనర్ పరిశీలించారు. అన్నదాన సత్రం, వేద పాఠశాల భవనాలు ఆలయానికి సంబంధించిన ఇతర నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. మాస్టర్ ప్లాన్ ఆధారంగా పనులు పూర్తయ్యేలా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అర్చకులు ఆలయ అధికారులు కమీషనర్ ని కోరారు.

అక్రమ మట్టిని అడ్డుకున్న గ్రామస్తులు

సమాచారమిచ్చినా చోద్యం చూస్తున్న అధికారులు

మనోహరాబాద్, జూన్ 29 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం జీడిపల్లి ఓ ప్రైవేట్ కంపెనీలోకి వెళ్తున్న అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు. రెవెన్యూ అధికారులకు సుమాచారం అందిస్తే అక్కడకు వచ్చిన రెవెన్యూ అధికారులు టిప్పర్ యజమానులకు ఫోన్ చేసి మరీ టిప్పర్ ను వదిలిపెట్టిన వైనం. అక్కడే ఉన్న అధికారుల ముందే టిప్పర్ ఖాళీ చేసి వెళ్తుంటే తమకేమి పట్టనట్లు చూస్తూ ఉండి పోయిన అధికారులు. రెండు గంటలు శ్రమించి అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులకు సమాధానం ఇవ్వకపోగా నిమ్మకు నీరెత్తునట్టుగా జరుగుతున్న తతంగాన్ని చోద్యం చూస్తూ నిలబడిపోయారు. వాల్టా చట్టానికి ఓ రకంగా అధికారులే తూట్లు పొడుస్తుంటే ఇంతకంటే దారుణం ఇంకేదైన ఉంటుందా అని గ్రామస్తులు ఆశ్చర్యంగా వెనుదిరిగారు. ప్రభుత్వం ఇచ్చే జీతాలను తీసుకుంటూ అక్రమ మట్టి రవాణాతో లక్షల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి ఓ పద్ధతిలో అధికారులే గండి కొట్టడం గమనార్హం.

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ హెచ్చరిక

అత్తాపూర్, జూన్ 29(నిఘా న్యూస్): బహిరంగ ప్రదేశాలలో గాంజాయి మధ్యం సేవించడం జూదం ఆడటం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్. ఈ సందర్భంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్ బాబా నగర్, భూపాల్ నగర్ బస్తీల తోపాటు 24 ప్రాంతాల్లో కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిని అలాగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పోలీసులు పరిశీలించారు. ఈ ఆపరేషన్ లో అత్తాపూర్ రాజేంద్రనగర్ మైలార్దేపల్లి ఇన్స్పెక్టర్లు, వెంకట్రాంరెడ్డి, నాగేంద్రబాబు, మధుబాబు, ఎస్సైలు, టి.ఎస్.ఎస్.పి ఫోర్స్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నార్సింగిలో పట్టపగలే ఇంజనీర్ హత్య

కత్తితో పొడిచి చంపి పరారైన దుండగులు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రాజేంద్రనగర్, జూన్ 29(నిఘా న్యూస్): ఓ వ్యక్తిని అతి కిరాతకంగా కత్తితో పొడిచి పట్టపగలే దారుణంగా చంపిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పోలీస్ స్టేషన్ మంచిరేవుల గ్రీన్ ల్యాండ్స్ వెంచర్ లోనీ ఒక ఖాలి స్తలంలో సయ్యద్ ఇదాయత్ అలీ(31) అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో పొడిచి దారుణంగా చంపి పారిపోవడం జరిగింది. నిందితులు,మృతుడు కలిసి మృతుని క్వాలిస్ వాహనంలో వచ్చినట్లుగా తెలుస్తుంది. మృతుడు గోల్కొండ లోని చోటా బజార్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఇతను సౌదీలో ఇంజనీర్ గా పనిచేసేవాడని తెలిసిందన్నారు. వీరితో పాటు కారులో ఓ యువతి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అసలు ఇంజనీర్ ఇదాయత్ ను ఎవరు చంపారు ఎందుకు చంపారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువు పొడిగింపు

మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్,జూన్29(నిఘా న్యూస్): కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెలతో పీసీ ఘోష్ కమిషన్ గడువు పూర్తికానుంది. విచారణ కొనసాగుతోన్న నేపథ్యంలో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. కమిషన్ ముందు విచారణకు హాజరైన ప్రాజెక్టుకు సంబంధించిన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సీఈలు, ఇతర ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన విచారణ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. దీంతో గురువారం వరకు 60 మంది సీల్డ్ కవర్లలో అఫిడవిట్లు దాఖలు చేసినట్లు తెలిసింది.

ఎల్ఆర్ఎస్ ఎత్తివేస్తామన్న హామీని

అమలు చేయండి

● రిజిస్ట్రేషన్ చార్జీల అదనపు భారం వేయొద్దు ● డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్స్ సంఘం

వనపర్తి, జూన్ 29 (నిఘా న్యూస్): ప్రజలపై రిజిస్ట్రేషన్ చార్జీల అదనపు భారం వేయవద్దని వనపర్తి డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్, వనపర్తి రియల్ ఎస్టేట్ సంఘం ప్రతినిధి బొడ్డుపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు ఒకటి నుండి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడానికి నిర్ణయించిందని, గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను ప్రవేశపెట్టడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగం రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు బాగా పెంచడం జరిగిందని, దీంతో ప్లాట్లు అమ్ముడు పోలేని పరిస్థితి మార్కెట్లో ఏర్పడిందని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజలపై అదనపు భారం మోపడం జరుగుతున్నదని వారి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎల్ఆర్ఎస్ పై దృష్టి సారించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పని చేసే ప్రజలు చిన్న ప్లాట్లను కొనుగోలు చేసి వాటిని వివాహాల శుభకార్యాలకు, విద్యా ఖర్చులకు ఉపయోగపడతాయని భావించిన ఎల్ఆర్ఎస్ వల్ల ప్లాట్లు విక్రయానికి నోచుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిన్నదని, కేవలం హైదరాబాదు లాంటి నగరాల్లో ఉన్న రియల్ ఎస్టేట్ ను చూసి రాష్ట్రం మొత్తంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకున్నదని అనుకోవడం చాలా తప్పని వారన్నారు. జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితి క్షీణించి పోయిందని, ఇటువంటి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ పై ఆధారపడి రియాల్టర్లు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్లు వారి జీవనోపాధిని పూర్తిగా కోల్పోవడం జరిగిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం వల్ల ప్లాట్లను కొనలేని పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు దస్తావేజు లేఖరులు బండారు కుమారస్వామి ఆది కృష్ణ గౌడ్ శివ, జయరాం లక్కాకుల రాము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులు వారంలోగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి, జూన్ 29 (నిఘా న్యూస్): జిల్లాలో వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులన్నీ వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్ వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసీల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తుల్లో ఎక్కువ భాగం పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, టీఎల్33, డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. అవసరం అనుకున్న చోట భౌతికంగా ఫీల్డ్ కి వెళ్లి పరిష్కార మార్గం చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో డాక్టర్ల భర్తీ ప్రక్రియ ప్రారంభం

జిల్లా పాలనా అధికారి ప్రతిక్ జైన్

తాండూరు, జూన్ 29 (నిఘా న్యూస్): జిల్లా ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ,తగిన కనీస సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా రోగుల సహాయకులకు సైతం క్యాంటీన్ ఏర్పాటుచేసి, భోజన సౌకర్యం కల్పించాలని జిల్లా పాలన అధికారి ప్రతిక్ జైన్ డి సి హెచ్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తికి సూచించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా పాలన అధికారి ప్రతిక్ జైన్ తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను నేరుగా రోగులకే అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి సి హెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తితో కలిసి ఆస్పత్రిలోని వివిధ విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు ఉన్నతమైన వైద్య సేవలతో పాటు, రోగులు కుర్చీలలో కూర్చోడానికి కుర్చీల సౌకర్యం కల్పించాలని వెల్లడించారు. మరుగుదొడ్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని గుర్తు చేశారు. అదేవిధంగా రోగుల వెంబడి వచ్చే సహాయకులకు ఆస్పత్రి ఆవరణలో క్యాంటీన్ సౌకర్యం కల్పించి, వారికి తక్కువ రూపాయలకే నాణ్యమైన భోజనం అందించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక వచ్చే నెల నుండి ఆసుపత్రులలో నెలకొన్న డాక్టర్ల సమస్య తీరిపోతుందని వివరించారు. రాష్ట్ర వైద్య శాఖ ఉన్నత అధికారులు త్వరలో నూతన డాక్టర్ల భర్తీ ప్రక్రియ ప్రారంభం చేయనున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా, డాక్టర్ల తోపాటు, ఆసుపత్రి వైద్య సిబ్బంది తమ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్. ఎం. ఓ డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ మోహన్ రావ్, డాక్టర్లు ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

బోడుప్పల్ మేయర్ గా తోటకూర అజయ్

- మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి పై నెగ్గిన అవిశ్వాసం
- 28 కార్పొరేటర్లకు గాను కాంగ్రెస్‌కు 22 మంది కార్పొరేటర్ల మద్దతు
- గైర్హాజరైన బిఆర్ఎస్ కార్పొరేటర్లు
- బిఎంసిలో నెగ్గిన అవిశ్వాసం

బోడుప్పల్, జూన్ 29 (నిఘా న్యూస్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పై కాంగ్రెస్ నాయకులు పెట్టిన అవిశ్వాస తీర్మానం ఎట్టకేలకు నెగ్గింది. కాంగ్రెస్ పార్టీ తమ ఖాతాలోకి మరో కార్పొరేషన్ ను కైవసం చేసుకుంది. బోడుప్పల్ లో మొత్తం 28 కార్పొరేటర్లకు గాను కాంగ్రెస్ వైపు 22 మంది కార్పొరేటర్లు మద్దతుగా నిలిచారు. బీఆర్ఎస్‌కు కేవలం ఆరుగురు కార్పొరేటర్లు మాత్రమే మిగిలారు. కీసరా ఆర్డీఓ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11.30కు ప్రారంభమై ఒంటిగంట వరకు ఈ కార్యక్రమంను నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు బోడుప్పల్ ను అభివృద్ధి దిశగా తీసుకుపోతామని, సహకరించిన కార్పొరేటర్లకు నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, పోగుల నర్సింహా రెడ్డి, పీఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నాలా ఆక్రమణలను ఉపేక్షించం

ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు

జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి, జూన్ 29 (నిఘా న్యూస్): వర్షాకాలం నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వరద నీరు ప్రవాహానికి కీలకమైన నాలాలు ఎక్కడ ఆక్రమణలకు గురయినా ఉపేక్షించవద్దని తక్షణ కూల్చివేతలు చేపట్టాలని స్పష్టం చేసారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం, పారిశుద్ధ్యం, బయో డైవర్సిటీ విభాగాల అధికారులతో కలిసి చందానగర్ సర్కిల్ పరిధిలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శనివారం విస్తృత పర్యటనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని ఏసీ బస్ స్టాప్ , హఫీజ్‌పేట్ తమ్మిడికుంట చెరువు, కొండాపూర్ ఆర్‌టీఏ కార్యాలయం, కొత్తగూడ అండర్ పాస్, మాదాపూర్ 100 ఫీట్ల రోడ్, అండర్ పాస్, మియాపూర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రస్తా, నడిగడ్డ తండా ప్రాంతాలలో పర్యటించి రహదారులపై నీరు నిలుస్తున్న ప్రాంతాలను, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే ఇరుకైన ప్రాంతాలను పరిశీలించారు. తమ్మిడికుంట చెరువు ఔట్ లెట్ వద్ద నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించాలని, నాలాపై ఉన్న ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అండర్ పాస్ల లోపన ఉన్న బాక్స్? డైన్లలో నిల్వ ఉన్న ఇసుక, ఇతర వ్యర్థాలను తొలగించి నీరు నిల్వకుండా చూడాలన్నారు. ఎన్ కన్వెన్షన్ రహదారిని మార్కవుట్ చేయాలని, వాహనాల రద్దీని తట్టుకునేలా అవసరాన్ని బట్టి విస్తరించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో పలు ప్రాంతాలలో రహదారులపై నీరు నిలుస్తుండటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నందున నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదిన చేపట్టాలన్నారు. మరింత మెరుగైన రవాణా కోసం రహదారులను సౌకర్యంగా చేసేందుకు అవసరమైన తగు ప్రతిపాదలను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ శంకర్, ఈఈ రాజు, ఏసీపీ రాజ్‌కుమార్, ఈఈ మల్లిఖార్జున్, డాక్టర్ కార్తీక్, డీఈ శ్రవంతి, శ్రీనివాస్ తదితరులున్నారు.

పదవి విరమణ పోలీసులకు ఘనంగా వీడ్కోలు

కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 29(నిఘా న్యూస్): హైదరాబాదు సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన (84) మంది అధికారులు,సిబ్బందికి కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన అధికారుల సిబ్బంది తమకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందారని, ఈ రోజు పోలీసు శాఖకు మంచి పేరు రావడానికి కారణం మన అందరి శ్రమ వలనే అని తెలిపారు. మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని పోలీసు కమిషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని ఆయన తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నానని అన్నారు. పోలీస్ శాఖ తరపున ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.పరిమళ హానా నూతన్ జాయింట్ సిపి అడ్మిన్, ఇతర అధికారులు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు యన్.శంకర్ రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

బుక్స్ యూనిఫామ్ అమ్మే రూమ్ సీజ్

మేడ్చల్, జూన్ (నిఘా న్యూస్): మేడ్చల్ మండలంలో కెల్లార్ వెంచర్ లోని సిఎంఆర్. పాఠశాలలో బుక్స్, యూనిఫామ్,టై,బెల్టు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుండి దోపిడీ చేస్తున్న సీఎంఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేశారు. సీఎంఆర్ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్ టై బెల్టు అమ్ముతున్నారని ఎంఈఓ ఫోన్ చేస్తే ఎంఈఓ ఆఫీస్ నుండి సిఆర్పి మహేష్ వచ్చి బుక్స్ యూనిఫామ్ టై బెల్టు రూమ్ ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ మండల్ లో ఉన్న సీఎంఆర్ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్ టై బెల్టు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుండి దోపిడి చేస్తున్న సీఎంఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డీఈవో ఇచ్చిన సర్కిలర్ ను బేకాతర చేస్తూ పాఠశాలలనే బుక్స్ అమ్ముతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్న సీఎంఆర్ పాఠశాల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య అధికారులు ఇచ్చిన సర్క్యులర్ పేపర్ ప్రకటనకే పరిమితమైందని ఆరోపించారు. ఏ ఒక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వాటిని పాటించట్లేదని ఆరోపించారు. ప్రవేట్ పాఠశాలపై విద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుండి బుక్స్ యూనిఫామ్ టై బెల్టు అమ్ముతూ ఫీజుల రూపంలో అనేక దోపిడీ చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న విద్యాధికారులు బుక్స్ యూనిఫామ్ పాఠశాలలో అమ్ముతున్నారంటే కూడా సరిగా స్పందించలేరని విమర్శించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో చేసే దోపిడీకి విద్య అధికారులు కూడా సహకరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల దోపిడి అరికట్టడం కోసం విద్య అధికారుల పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల కార్యదర్శి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, బాలకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com